ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## తెరుచుకున్న తుంగభద్ర గేట్లు!



శనివారం 5 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 99 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే

# ప్రచారకర్తలు

### సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రజా సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే ప్రభుత్వం తరపున ప్రచారకర్తలుగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు.

వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగబోతున్నాయని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలవబోతున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాయని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్‌సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

తన ప్రసంగంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నేతలను, కార్యకర్తలను ఉర్రూతలూగించారు. తమకు ఎదురులేదని భావించిన కల్వకుంట్ల గడీని బద్ధలు కొట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ఇదే తరహా పాలన రాబోయే రోజుల్లోనూ సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని, తామంతా కొట్టుకుంటామని.. కలసి ఉండలేమని విపక్షాలు చేసిన ఆరోపణలను తప్పని నిరూపించామన్నారు. కాంగ్రెస్ నేతలు ఐకమత్యంతో పని చేస్తూ అపోహలను పటాపంచలు చేశారన్నారు.

## లోకల్ పార్టీలకు

# ఈసీ షాక్

### గుర్తింపు రద్దు చేస్తామంటూ నోటీసులు




హైదరాబాద్ : తెలంగాణలో పలు రాజకీయ పార్టీలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక చర్యలు చేపట్టింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా, కేవలం రిజిస్టర్డ్ పార్టీలుగా మాత్రమే కొనసాగుతున్న 13 పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో స్పష్టమైన కారణాలతో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించింది.

రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఏ ఎన్నికల బరిలోనూ నిలవని పార్టీలను జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే 13 పార్టీలను గుర్తించి చర్యలు ప్రారంభించింది. సంబంధిత పార్టీలకు నోటీసులు అందించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు,

## గ్రూపులు కడతామంటే.. భయపడం!

**కాంగ్రెస్ ఇలాంటి ఒడిదుడుకులను చాలా చూసింది**
**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు**
**ఇబ్బందులుంటే పార్టీ అంతర్గత వేదికల్లోనే మాట్లాడాలి**
**నెలాఖరులోగా నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలి**
**తెలంగాణను మోడల్ స్టేట్‌గా తీసుకుంటున్నాం**
**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాలి**
**టీపీసీసీ పీఏసీ, విస్తృత సమావేశాల్లో ఖర్గే దిశానిర్దేశం**
**నామినేటెడ్ పోస్టులకు పేర్లను షార్ట్‌లిస్ట్ చేసి పంపాలని**
**నాలుగు నెలలుగా కోరుతున్నా స్పందించడం లేదు**
**మంత్రులపై సీఎం రేవంత్ అసంతృప్తి**

హైదరాబాద్:"ఓ నలుగురు, ఐదుగురు ఎమ్మెల్యేలతో గ్రూపులు కడతాం.. ఏదో చేస్తామంటే భయపడతామా? నేను గానీ, రాహుల్ గాంధీ గానీ భయపడేది లేదు. ఇలాంటి ఒడిదుడుకులను కాంగ్రెస్ పార్టీ ఎన్నింటినో చూసింది. పార్టీ నేతలు ఇష్టారీతిన వ్యవహరిస్తే రాహుల్‌గాంధీ అస్సలు సహించరు. పార్టీ క్రమశిక్షణను తప్పి ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు" అని పార్టీ రాష్ట్ర నేతలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హెచ్చరించారు. పార్టీ నాయకులకు ఏమైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై మాట్లాడాలని, లేకుంటే తమకు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. బహిరంగంగా మాట్లాడి ప్రతిపక్షాలకు అస్త్రాలు ఇవ్వొద్దని సూచించారు.







## వర్ష బీభత్సం.. 63 మంది మృతి.. డజన్ల మంది గల్లంతు..

హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకూ 63 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల కొద్దీ మంది గల్లంతయ్యారు. దాదాపు రూ.400 కోట్ల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. జూన్ 20వ తేదీన రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాదీ భారీ వర్షాలు కురుస్తున్నాయి.

## ఈడీ విచారణకు సినీ నిర్మాత అల్లు అరవింద్




హైదరాబాద్, : ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు విచారించారు. హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సంబంధించిన రూ.101 కోట్ల బ్యాంక్ రుణ మోసం కేసులో ఆయనను సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించి, వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.

## అల్లూరి గొప్ప పోరాట యోధుడు

**బ్రిటిషర్లకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం జరిపిన రాబిన్‌హుడ్.. మన్యం వీరుడు**
**ఆయన ఆశయాలకు అనుగుణంగానే గిరిజనుల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి**
**అల్లూరి 128వ జయంతి ఉత్సవాల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్**


హైదరాబాద్: బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటాలు నిర్వహించిన రాబిన్‌హుడ్ అల్లూరి సీతారామరాజు అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కొనియాడారు. అడవి బిడ్డల కోసం ఆయన గొప్ప పోరాటం చేశారని.. వీరోచిత పోరాటంతో మన్యం వీరుడిగా గుర్తింపు పొందారని ప్రశంసించారు. అల్లూరి ఆశయాలకు అనుగుణంగానే.. ప్రధాని మోదీ గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. క్షత్రియ సేవా సమితి(తెలంగాణ, ఏపీ), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ శుక్రవారం ఇక్కడ శిల్ప కళావేదికలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు



## క్రమశిక్షణకు మారు పేరు రోశయ్య

**మాజీ సీఎం జయంతి సభలో మంత్రులు దుద్దిళ్ల, జూపల్లి, పొన్నం**
**రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే**

హైదరాబాద్ : క్రమశిక్షణకు మారు పేరు.. అజాత శత్రువుగా తెలుగు ప్రజల మనసుల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న నేత మాజీ సీఎం కొణిజేటి రోశయ్య అని మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు కొనియాడారు. నేటి యువతరం రోశయ్య రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రోశయ్య 92వ జయంతి సభను తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్



# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రచారకర్తలు

రైతు రాజ్యం ఎవరు తెచ్చారో ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం, చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి ఎవరొచ్చినా సరే.. మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. వారిని వ్యాపారవేత్తలుగా మారుస్తున్నామన్నారు. జనగణనతో పాటు కులగణన చేస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామన్నారు. ఈ సమయంలో కష్టాలు వచ్చాయని, ఒడిదొడుకులు వచ్చాయని, అయినా అన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నామన్నారు.

జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంత్‌రెడ్డి, భట్టి.. అందరూ కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కేసీఆర్‌ను ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కితాబిచ్చారు.

గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను బీఆర్?ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మోసం చేశారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీ నెరవేరుస్తోందని తెలిపారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని గుర్తుచేశారు.

# గ్రూపులు కడతామంటే.. భయపడం!



పార్టీ, ప్రభుత్వం, కొత్త, పాత నేతలు సమన్వయంతో, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని చెప్పారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాలు, సలహా కమిటీల ఉమ్మడి, విస్తృత కార్యవర్గ సమావేశాల్లో ఖర్గే దిశానిర్దేశం చేశారు. ఇందులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి పాల్గొన్నారు.

తెలంగాణ.. కాంగ్రెస్‌కు మోడల్ స్టేట్!

తెలంగాణను కాంగ్రెస్ మోడల్ స్టేట్‌గా దేశానికి చూపనున్నట్టు ఖర్గే చెప్పారు. కాంగ్రెస్ సైద్ధాంతాలకు అనుగుణంగానే రేవంత్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులున్నా హామీలను సమర్థంగా అమలు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. నేతలు పార్టీ ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తీరాలన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ సమావేశంలో చెప్పారు. ఇక రేవంత్ మంత్రివర్గంలో పనిచేయాలన్నది తన కోరికని, జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చెప్పారు.

మంత్రులపై సీఎం రేవంత్ అసంతృప్తి!

మంత్రులు, ఆయా జిల్లాల్లో ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న నేతల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నామినేటెడ్ పోస్టులకు ప్రతిపాదనలను షార్ట్ లిస్ట్ చేసి పంపాలని మంత్రులు, పీసీసీ చీఫ్‌ను నాలుగు నెలలుగా కోరుతున్నా.. స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రతిపాదనలు పంపితే వెంటనే ఆమోదిస్తానని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడగానే ప్రతిపాదనలను షార్ట్ లిస్ట్ చేసి ఉంటే.. నామినేటెడ్ పోస్టుల్లో ఒక టర్మ్ అవకాశాలు పూర్తయ్యేవని వివరించారు.

నెలాఖరుకల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీ:ఖర్గే

జూలై నెలాఖరుకల్లా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్, మంత్రులు, టీపీసీసీ చీఫ్‌కు ఖర్గే స్పష్టం చేశారు. దీన్ని సమన్వయం చేసుకునే బాధ్యత పీసీసీ చీఫ్‌దేనని.. పార్టీ కోసం కష్టపడిన వారికి, సమర్థులకే పదవులు ఇవ్వాలని సూచించారు. 'ప్రభుత్వంపై పార్టీ ఫిర్యాదు చేయడం చూశాం గానీ, పార్టీపై ప్రభుత్వం ఫిర్యాదు చేయడం ఇక్కడే చూస్తున్నా' అని ఖర్గే వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌కు ఖర్గే సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, కాపాడుకోవాలని చెప్పారు.

పార్టీ పదవులను తేలికగా తీసుకోవద్దు: సీఎం

నేతలు పార్టీ పదవులను తేలికగా తీసుకోవద్దని సీఎం రేవంత్ సూచించారు. పార్టీ పదవులతో గుర్తింపు, గౌరవం దక్కుతాయని, రాజకీయాల్లో ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు. భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరుగుతాయని, ఎక్కువ మందికి అవకాశాలు వస్తాయని వివరించారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని కోరారు. అందరూ కష్టపడి పనిచేసి.. కాంగ్రెసను రెండో సారి అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో వచ్చే పదేళ్లూ కాంగ్రెస్‌దే అధికారమని ధీమావ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ మాట్లాడుతూసామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం చేద్దాం? ఈ నెల 7న క్రమశిక్షణా చర్యల కమిటీ భేటీ

తెలంగాణలో టీడీపీ కోవర్టులున్నారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, వాటిపై వచ్చిన ఫిర్యాదులపై టీపీసీసీ క్రమశిక్షణా చర్యల కమిటీ జూలై 7న గాంధీభవన్‌లో భేటీ కానుంది. ఆధారాలు చూపకుండా అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందంటూ టీపీసీసీ చీఫ్ మహేషకుమార్‌గౌడ్ ఇప్పటికే ప్రకటించారు. పార్టీ ఎమ్మెల్యే అయినందున.. అనిరుధ్‌రెడ్డికి క్రమశిక్షణా చర్యల కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేస్తుందా లేక చర్యల కోసం ఏఐసీసీ క్రమశిక్షణా కమిటీకి సిఫార్సు చేస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇలా ఉంటే గాంధీభవన్‌లో చైర్మన్ మల్లురవి అధ్యక్షతన క్రమశిక్షణా చర్యల కమిటీ భేటీ అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నేతల వివాదంపై పార్టీ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభిప్రాయం సేకరించింది. అనంతరం మీడియాతో నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులపై కమిటీ పెద్దలు తనతో మాట్లాడారన్నారు. చిన్న చిన్న బేధాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని, త్వరలో అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయని చెప్పారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయండి : మల్లిఖార్జున ఖర్గే**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకోవడంతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీ నేతలకు ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే (%మీుశ్రీశ్రీఱఅమీతీయబఅఖ ఖష్ట్రుతీస్త్రవ%) పిలుపునిచ్చారు. గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం జరిగింది. దాదాపు 2 గంటల పాటు సాగిన ఈ సమావేశానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీఏసీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల సంగారెడ్డి జిల్లా (%ఖఅస్త్రుతీవ౨౨ఎ ణఱర్‌తీఱఙ్%) పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో మృతులకు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు.

అనంతరం ఖర్గే మాట్లాడుతూ%౫% నేతల మధ్య విభేదాలుంటే పార్టీలోని చర్చించుకోవాలని బయట మాట్లాడవద్దని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వవద్దని సమస్యలుంటే ఇన్ చార్జి నేతలతో కో ఆర్డినేట్ చేసుకోవాలని దిశానిర్దేశం (%ణఱతీవఙ్ఱశీఅ%) చేశారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పార్టీ సంస్థాగత నిర్మాణం, జిల్లాల్లో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు, సంవిధన్ బచావో కార్యాచరణ ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు.

ఖర్గేతో బీసీ నేతల భేటీ:

గాంధీ భవన్ కు వచ్చిన మల్లికార్జున ఖర్గేతో బీసీ సంఘాల నేతలు భేటీ అయ్యారు. బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఖర్గేను కలిసిన బీసీ నేతలు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు, జాతీయస్థాయిలో కులగణన అంశాలు, ఢిల్లీకి అఖిలపక్షం తదితర బీసీ డిమాండ్లను ఖర్గే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు మల్లికార్జున ఖర్గేకు వినతిపత్రం అందజేశారు.

# క్రమశిక్షణకు మారు పేరు రోశయ్య

ట్రస్టుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి మంత్రులు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, రోశయ్య కుటుంబ సభ్యులు శివసుబ్బారావు తదితరులు నివాళులర్పించారు. అనంతరం ప్రవచన కర్త, ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావును ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

చాగంటి మాట్లాడుతూ.. రోశయ్య గవర్నర్‌గా ఉన్న సమయంలో చెన్నైలో ప్రవచనాలు చెప్పేందుకు వెళ్లినప్పుడు రాజ్‌భవన్ నుంచి బయటొకొచ్చి మరీ ఆయన స్వాగతం పలికారని గుర్తు చేసుకున్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి మాట్లాడుతూ.. రోశయ్య ఎప్పుడూ అందరికీ ఆదర్శ నాయకత్వాన్ని అందించే లక్ష్యంతో పనిచేశారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఆదర్శ రాజకీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ.. 16 ఏళ్లు అప్పులు చేయకుండా ఉన్న దాంట్లో నిధులు సర్దుబాటు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన గొప్ప నేత రోశయ్య అని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతి నిర్వహించడం అభినందనీయమని.. ఆయన వాగ్ధాటి, ఛలోక్తులను ఎవరూ మర్చిపోరని చెప్పారు. రోశయ్య ఆలోచనలు, ఆయన దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలను పార్టీలకతీతంగా ఇప్పుడు అనుసరించాల్సిన అవసరముందని గుత్తా అన్నారు. ఇటు డీజీపీ కార్యాలయంలోనూ రోశయ్య జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి అదనపు డీజీపీ మహేశ్ భగవత్ పూలమాల వేసి నివాళులర్పించారు.

రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే

మాజీ సీఎం రోశయ్య కాంస్య విగ్రహం హైదరాబాద్‌లో ఆవిష్కృతమైంది. లక్డీకాపూల్‌లోని సైఫాబాద్ పోలీసస్టేషన్ ప్రాంగణంలో 450 కిలోల బరువుతో ఏర్పాటు చేసిన రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆయన జయంతి సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కార్యక్రమానికి హాజరయ్యారు. కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, దయానంద్, సీనియర్ నేతలు వి.హన్మంతరావు, కేవీపీ రామచంద్రరావు, టీజీ వెంకటేశ్, ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, రోశయ్య కుటుంబ సభ్యులు శివసుబ్బారావు, మూర్తి పాల్గొన్నారు.

## అల్లూరి గొప్ప పోరాట యోధుడు

128వ జయంతి ఉత్సవాలకు రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "బానిసత్వంతో కాదు. ఆత్మాభిమానంతో బతకాలి" అన్న అల్లూరి పిలుపునకు అనుగుణంగా ప్రజలు జీవించాలని సూచించారు. ఆయన పుట్టిన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, ఆ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. నక్సల్స్ ఒకప్పుడు గిరిజన ప్రాంతాలను ఆక్రమించుకునేవారని దుయ్యబట్టిన ఆయన.. నక్సలిజం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఐదారు జిల్లాలకే పరిమితమైందని అన్నారు. 2026 మార్చి 31 నాటికి భారత్ నక్సల్ రహిత దేశం కావాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అలాగే.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా, హనుమంతుడి స్ఫూర్తితో ఆపరేషన్ సిందూర్ కొనసాగిందని.. అందులో పాక్ పౌర సమాజానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని స్పష్టం చేశారు. ఇక.. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో సరైన స్థానం దక్కలేదని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. వారి చరిత్రను సమాజానికి అందించాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని ఆయన తెలిపారు.

## లోకల్ పార్టీలకు ఈసీ షాక్

ఎన్నికల అధికారులకు అప్పగించింది.

ఈ విషయంపై దినపత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు ఇవ్వాలని కూడా జిల్లా అధికారులను ఆదేశించింది. ఆయా పార్టీల నుంచి వివరణ స్వీకరించిన తర్వాత, వాటి గుర్తింపును రద్దు చేయాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన నివేదికను ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలని స్పష్టం చేసింది. జిల్లాల నుంచి అందిన నివేదికల ఆధారంగా తుది నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.

నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు
తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (హన్మకొండ)
ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్)
జాగో పార్టీ (హైదరాబాద్)
నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్)
తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్)
తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్)
యువ పార్టీ (హైదరాబాద్)
బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే) (మేడ్చల్ మల్కాజిగిరి)
తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ (రంగారెడ్డి)
జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)
యువ తెలంగాణ పార్టీ (రంగారెడ్డి)
తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)

## తెరుచుకున్న తుంగభద్ర గేట్లు!

గద్వాల : కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు క్రమంగా వరద పెరుగుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో వరద పెరుగుతోంది. శుక్రవారం కర్ణాటకలోని తుంగభద్ర గేట్లు తెరుచుకున్నాయి. ప్రాజెక్టుకు 75,612 క్యూసెక్కుల ప్రవాహాలు చేరగా 58 గేట్లకు గాను 21 గేట్లను ఎత్తి 62,612 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 105.79 టీఎంసీలకు.. ప్రస్తుతం 75.84 టీఎంసీలున్నాయి. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 1,09,777 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఏపీ, తెలంగాణ విద్యుదుత్పత్తి కోసం 56,998 క్యూసెక్కులను వినియోగిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలకు ప్రస్తుతం 169.86 టీఎంసీలున్నాయి.తుంగభద్ర గేట్లు తెరవడంతో శ్రీశైలానికి వరద మరింత పెరిగే అవకాశముంది. ఇక ఆల్మట్టికి వరద స్థిరంగా కొనసాగుతోంది. 94,767 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. లక్ష క్యూసెక్కులను దిగువకు విడుస్తున్నారు. జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాలు వస్తుండగా 14గేట్ల ద్వారా 95,566, విద్యుదుత్పత్తి ద్వారా 29,494 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

## జల ప్రళయం

వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడడం లాంటి ఘటనల్లో.. ఒక్క మండి జిల్లాలోనే ఏకంగా 17మంది చనిపోయారు. కంగారా జిల్లాలో 13మంది, చంబ జిల్లాలో ఆరుగురు, షిమ్లా జిల్లాలో ఐదుగురు మృత్యువాతపడ్డారు. మండిలోని తునగ్, బగ్‌సయేద్ ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం ఒక్క మండి జిల్లాలోనే 40 మంది గల్లంతైనట్లు తెలుస్తోంది. బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పిరిట్, సిర్‌మౌర్, సోలన్, ఉన్నా జిల్లాల్లోనూ మరణాలు నమోదయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా 100మందికిపైగా గాయపడ్డారు. వందల సంఖ్యలో ఇళ్లు నేలమట్టం అయ్యాయి. 14 బ్రిడ్జీలు వరదలో కొట్టుకుపోయాయి. 300 జంతువులు చనిపోయాయి. 500 రోడ్లు మూసివేయబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా 500లకు పైగా ట్రాన్స్‌ఫార్మర్లు పని చేయకుండా పోయాయి. దీంతో కరెంట్ లేక వేల మంది అంధకారంలో బతుకుతున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జులై 7వ తేదీ వరకు రెయిన్ అలర్ట్ కొనసాగుతోంది.

ప్రస్తుతం వరదలు, కొండచరియలు విరిగిపడిన సంఘటనల తాలూకా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని వీడియోల్లో దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. ఓ వీడియోలో కొండచరియలు విరిగి మట్టి దిబ్బలు ఇంటిని సగానికిపైగా కప్పేశాయి. మరో వీడియోలో రోడ్డుపై కొండచరియలు విరిగిపడడంతో కారులో ఉన్న వారు ప్రాణ భయంతో పరుగులు తీశారు.

## ఈడీ విచారణకు సినీ నిర్మాత అల్లు అరవింద్

వివరాల్లోకి వెళితే, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ సంస్థలు 2017-19 మధ్యకాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.101 కోట్ల రుణం తీసుకుని ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రుణ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ నగదు బదిలీకి వాడారని ఈడీ గుర్తించింది. మొదట సీబీఐ కేసు నమోదు చేయగా, ఆ తర్వాత మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది.

ఈ దర్యాప్తులో భాగంగా రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థతో అల్లు అరవింద్‌కు చెందిన సంస్థలకు మధ్య కొన్ని అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ లావాదేవీలపై స్పష్టత కోరుతూ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి హాజరైన అల్లు అరవింద్‌ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

విచారణ ఇంకా పూర్తికానందున, వచ్చే వారం మరోసారి తమ ఎదుట హాజరుకావాలని ఈడీ అధికారులు ఆయనకు సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రామకృష్ణ గ్రూప్ యజమానులు వి. రాఘవేంద్ర, వి. రవి కుమార్‌లతో అల్లు అరవింద్‌కు ఉన్న సంబంధాలపై కూడా ఈడీ ఆరా తీస్తోంది.

## ఆదివాసీ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది.

### లక్ష్మీదేవిపల్లి మండలం గంగమ్మ కాలనీ గుత్తి కోయ గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 4 జులై /అక్షరం న్యూస్:**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లక్ష్మిదేవిపల్లి మండలంలోని గంగమ్మ కాలనీ గుత్తికోయ గ్రామంలో లక్ష్మీదేవి పల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం,అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు.అనంతరం ఎస్పీ గారి చేతుల మీదుగా అక్కడ నివసించే 27 కుటుంబాల వారికి దుప్పట్లు,దోమ తెరలను పంపిణీ చేశారు.విద్యుత్,మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం మద్దె గుంపుకు చేరుకొని అక్కడ నివసిస్తున్న ఆదీవాసీ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి, ఎస్సై కార్తీక్ మరియు లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎల్‌యుడి పద్ధతిలో నాణ్యమైన బయోచార్ తయారీ: కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 4 జూలై అక్షరం న్యూస్:**
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచార్ యూనిట్ ద్వారా సుజాతనగర్ మండలంలోని మేకలగడ్డ గ్రామంలో బయోచార్ తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్రయత్నంలో 30 కిలోల వేస్ట్ కట్టెముక్కలను చిన్న చిన్న ముక్కలుగా చేసి మండించడం ద్వారా 10 కిలోల నాణ్యమైన బయోచార్ తయారు చేయగలిగారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఇలా తయారైన బయోచార్ ను ఆవుపంచకం (ఆవుపేడ మొదలైనవి)తో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతువేదికల ద్వారా బయోచార్ తయారీ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.గ్రామాల్లో విరివిగా లభించే సర్కారు తుమ్మ చెట్టు కొమ్మలు, రహదారులు మరియు కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను ఉపయోగించి తక్కువ ఆక్సిజన్‌లో టి ఎల్ యు డి (టాప్ లిట్ అప్ డ్రాఫ్ట్) పద్ధతిలో బయోచార్ తయారు చేయాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాలు బయోచార్ తయారు చేసి, విక్రయించడం ద్వారా లాభం పొందాలని తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బయోచార్ తయారీ సమయంలో ఉత్పన్నమయ్యే వేడిని ఎలా ఉపయోగించుకోవచ్చో, బయోచారు తయారీ విధానాన్ని మరింత తక్కువ ఖర్చుతో, సులభతరంగా రైతులు ఉపయోగించుకునేలా రూపొందించడానికి వివిధ పద్ధతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పిడిఆర్డిఏ పిడి, ఎంపీడీవో , సుజాతనగర్ తహసీల్దార్ ఈసి రాజు, ఏడిఏ (టెక్నికల్), వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# మహాసభ తీర్మానాలపై మిలిటెంట్ ఉద్యామాలు చేపడతాం.

**ప్రభుత్వ విద్యారంగ బలోపేతంకోసం పోరాటాల తీవ్రతను పెంచుతాం.**
**బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం.**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు షాహెద్, అజిత్.**

**జిల్లా నూతన కమిటీని ప్రకటించిన సంఘం రాష్ట్ర నాయకులు ఫహీమ్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /4 జూలై /అక్షరం న్యూస్:**
పాల్వంచలో ఇటీవల జరిగిన భద్రాద్రి జిల్లా అఖిలభారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) నాలుగో మహాసభలో ఎన్నికైన నూతన ఆఫీస్ బేరర్లు, కౌన్సిల్ సభ్యులను శుక్రవారం శేషగిరిభవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె ఫహీమ్ ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్ కే షాహిద్, కార్యదర్శిగా వర్క అజిత్, సంయుక్త కార్యదర్శిగా ఎం వినయ్, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర బాబు, టి వినయ్, పవన్ కళ్యాణ్, సంజయ్, సహాయ కార్యదర్శులుగా గుండాల సృజన్, పవన్ సాయి, గుగులోత్ వంశి, బత్తుల సాయి, ఎన్ సాయికుమార్లతో పాటు మరో 36 మంది కౌన్సిల్, 18మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఫహీమ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు షాహెద్, అజిత్ మాట్లాడుతూ బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యకు దూరంచేస్తోందని, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను గెంటివేసే పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ప్రధానమైన ఉపకారవేతనాల సమస్యతోపాటు ఇతర తొమ్మిది అంశాలపై మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని, ఈ తీర్మానాల అమలు, సాధనకోసం జిల్లావ్యాపితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రధానంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు, సంక్షేమ హాస్టళ్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ విద్య సంస్థల బలోపేతం, ఖాళీల భర్తీ, సొంత నూతన భవనాలు, ప్రైవేటు విశ్వవిద్యాలను అనుమతుల రద్దు, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టబోయే ఉద్యామాలు విద్యార్థులు సహకరించాలని కోరారు.

## 9న సార్వత్రిక సమ్మెకు సహకరించండి.

**ప్రభుత్వరంగ సంస్థలను తాకట్టుపెట్టే కేంద్రం చర్యలను ప్రతిఘటిద్దాం.**
**కార్మికచట్టాల పరిరక్షణకోసం సమ్మెను జయప్రదం చేయండి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 4 జూలై / అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ సహజ వనరుల రక్షణ, కార్మిక చట్టాల పరిరక్షణకోసం జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల, అసోసియేషన్ల పిలుపుమేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పాలకేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎంజి రోడ్డు, పెద్దబజార్, బస్టాండ్, పోస్టాఫీసు మీదుగా బైపాస్ రోడ్డువరకు చేరింది. ర్యాలీ ప్రారంభ, ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిఐటియు జిల్లా నాయకులూ ఏజె రమేష్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్, ఐఎఫ్టియు, టియుఎల్ఈ జిల్లా నాయకులు సంజీవ్ ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, జాతీయ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలను పెంచి పేద, మధ్యతరగతివర్గాలపై పెనుభారం మోపుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి శ్రామికుల శ్రమను యాజమాన్యాలు దోచుకునే విధంగా కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, ఎస్ వి రమణమూర్తి, గెడ్డాడు నగేష్, బండారు మల్లయ్య, భూక్యా శ్రీనివాస్, సిఐటియు నాయకులు భూక్యా రమేష్, బాలకృష్ణ, బాలరాజు, ఐఎన్టియుసి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## కల్లు గీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ పరామర్శ.

**అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేతు**



**మహబూబాబాద్ / కేసముద్రం /జులై 4/అక్షరం న్యూస్ :-**
అర్పణ పల్లి గ్రామానికి చెందిన బబ్బురు రవి భార్య యాక లక్ష్మి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఇటీవల మరణించగా మృతురాలి కుమారుడు కార్తీక్, కుమార్తె సుష్మలను శుక్రవారం నాడు
వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలు యాక లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ మండల అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ గంధసిరి సోమయ్య, మోడం రాజు,ఈర యాదమ్మ,సింగని మల్లేష్,షేక్ జానీ, గంగపురపు వెంకన్న, గంధం సంతోష్,షేక్ సైదులు,వెంకన్న,విజేందర్,కృష్ణ, సాంబయ్య, యాకన్న,సతీష్,రవి,హరీష్,రఫీ,ఆశూ,రమ, జ్యోతి,శ్రావణి,జయమ్మ,శోభ,ఫాతిమా,కొమురమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్లో మెగా హెల్త్ క్యాంప్.



**మహబూబాబాద్ / కేసముద్రం / జులై 4/ అక్షరం న్యూస్ :-**
కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. హెచ్ఈఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుచున్న సందర్భంగా ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది.బాల బాలికలకు పరీక్షలు నిర్వహించి అందులో పది మంది అమ్మాయిలు రక్తహీనత ఉన్నట్టుగా గుర్తించారు. అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు విద్యార్థులకు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం. హేమ, ప్రవళిక ఉపాధ్యాయులు రమేష్ సురేందర్ నరసయ్య చంద్రమోహన్ పార్థసారథి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండాల బ్రహ్మయ్య దశదినకర్మకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు.



**మహబూబాబాద్ / కేసముద్రం / జులై 4/ అక్షరం న్యూస్ :-**
ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన మిడ్ వెస్ట్ గ్రానైట్ లో ప్రొక్లైనర్ ఆపరేటర్ గుండాల సారయ్య తండ్రి గుండాల బ్రహ్మయ్య ఇటీవల మరణించగా శుక్రవారం నాడు వారి దశదినకర్మకు హాజరై వారి కుమారులు గుండాల సమ్మయ్య, సారయ్య లను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి బ్రహ్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎర్రం శెట్టి అశోక్,దాసరి ప్రకాష్, రవి,బైరు వినయ్, గుర్రం రాజేష్, ఉడుత అనిల్ తదితరులు ఉన్నారు.

## వివేకవర్ధినిలో మహనీయుల వర్ధంతి



**మహబూబాబాద్ / కేసముద్రం /జులై 4/ అక్షరం న్యూస్ :**
-మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం నాడు స్వామి వివేకానంద, దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికత విశిష్టతను హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దార్శనికుడు స్వామి వివేకానంద అన్నారు. తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరి పోసిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య అని అన్నారు.మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్క విద్యార్థి నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి, రైల్వే ట్రాక్ వరకు నీరు పోయే విధంగా పేరుకుపోయిన రాళ్ళను, బురద ను తీసివేయిస్తున్న మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి.



**మహబూబాబాద్ /కేసముద్రం / జులై 4/ అక్షరం న్యూస్ :-**
కేసముద్రంలో కొన్ని నెలల క్రితం అతి భారీ వర్షాలు కురవడం వలన అంబేద్కర్ సెంటర్లో అండర్ బ్రిడ్జ్,నుండి వర్షపు నీళ్లు పోక సెంటర్లో జలమయమై భారీ వరద నీది తో ఈ ప్రాంతమంతా రాకపోకలకు ఇబ్బంది అయిన విషయాన్ని మరియు దీని వలన రోడ్డుకిరువైపులు ఉన్న షాపులకు నీళ్లు పోయి ఆర్థిక నష్టం అయినటువంటి విషయాన్ని పోలేపాక నాగరాజు స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి దృష్టికి తీసుకుపోయి ఎక్సవేటర్ యంత్రంతో అండర్ బిడ్జిని మరియు రైల్వే ట్రాక్ వరకు నీరు పోయే విధంగా పేరుకుపోయిన రాళ్లు బురదను తీసి నీళ్లు పోయే విధంగా చేయడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్, సంతోష్ నగర్ కట్టా ప్రజలు మార్కెట్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కొయ్యగూరి యాకూబ్ రెడ్డి, ఓలం మురళి, ఎమ్మెల్ పార్టీ శ్రీధర్, జలీల్, మంగీలాల్, గంది శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెండా ఊపి బస్సును ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.



మహబూబాబాద్ / కేసముద్రం / జులై 4 /అక్షరం న్యూస్ :-హైదరాబాదులోని శుక్రవారం నాడు ఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనాన్ని (సామాజిక న్యాయ సమరభేరి సభకి) ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే భారీ బహిరంగ సభకి కేసముద్రం మండలలో జ్యోతిరావు పూలే సెంటర్ నందు జెండా ఊపి బస్సును ప్రారంభించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రషీద్ ఖాన్, ముజ్జు షేక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న సమ్మె కు సన్నద్ధం కావాలి.- ఎజె రమేష్

**సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి.**

**నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు ఐక్యంగా ఉద్యమలు నిర్వహించాలి.**

**కొత్తగూడెం సీఐటీయూ పట్టణ.ముఖ్య కార్యకర్తల సమావేశం**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 4 జూలై / అక్షరం న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ పిలుపుని జిల్లా లో అత్యంత జయప్రదంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కేజే రమేష్ అన్నారు. సిఐటియు కొత్తగూడెం టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన అన్నారు . బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరానికి,కార్మిక భద్రథ కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు.

కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి,కార్మిక వర్గం ముల్లులు పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.కాంగ్రెసు పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్దమ్ చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ అంబాలదుర్గమ్మ సిఐటి నాయకులు వై వెంకటేశ్వరరావు ప్రమోద్ కళావతి అల్లి నాగయ్య సతీష్ కట్ట శ్రీను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**మోడీ విధానాలపై సమర శంఖం పూరించాలి**

**జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి**

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు**



**మహబూబాబాద్ / కేసముద్రం / జులై 4 / అక్షరం న్యూస్ :-**

జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మరిపెల్లి మొగిలి లు మాట్లాడుతూ మోడీ అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలని శుక్రవారం నాడు స్థానిక కేసముద్రం మార్కెట్ యార్డులో ఐ ఎఫ్ టి యు కేసముద్రం పట్టణ అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న అధ్యక్షతన కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని కార్మికులు పోరాడి సాధించుకుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం పన్నెండు గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకు కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని అన్నారు. స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన నేటికీ అనేకమంది కి విద్య, వైద్యం అందకపోవడం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం, కనీస వేతనాలు అమలు కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని, ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వం యొక్క అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు. మోడీ ప్రభుత్వం పేద ప్రజల కడుపులో కొట్టి కార్పొరేట్లకు దోచిపెడుతోందని ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సమీకరణ కావాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని కార్మిక రంగాన్ని తోపాటు అన్ని రంగాలను నష్టపరుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్పజెప్పడం కోసం ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జూలై 9న స్థానిక జ్యోతిరావు పూలే సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగే ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక , రైతు సంఘం తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొబ్బల యాకూబ్ రెడ్డి, నీరుటి జలంధర్, ఏ ఐ సి టి యు జిల్లా నాయకులు జాటోత్ బిచ్చ నాయక్, ఐఎఫ్టియు కేసముద్రం ఏరియా కమిటీ నాయకులు బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 4 జూలై/ అక్షరం న్యూస్ :**

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శుక్రవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహొన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కురుమ సంఘ సభ్యులు దూడల బుచ్చయ్య, లింగయ్య, రవికుమార్, చంద్రశేఖర్, దూడల కిరణ్, సుంక ప్రవీణ్, కోటిలింగం, సంపత్ కుమార్, కే రవి మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఓలకు మరియు బి ఎల్ ఓ సూపర్వైజర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన.తాసిల్దార్

**ఓదెల/ పెద్దపల్లి జూలై 04(అక్షరం న్యూస్)**

మండల పరిషత్ సమావేశ మందిరంలో బిఎల్ఓ లకు మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణా కార్యక్రమానికి. ఓకే అతిథులుగా ఆర్డీవో బొద్దుల గంగయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.

, ఇంటింటి సర్వే సమయంలో బి ఎల్ ఓ లకు కేటాయించిన బాధ్యతలను నెరవేర్చడంలో బి ల్ ఒ యాప్ ఉపయోగాన్ని అర్థం చేసుకోవడానికి ఒక ప్రజెంటేషన్ ఇవ్వబడింది. అని ఎస్ ఆర్ ఆర్ సర్వే సమయంలో ఏ ఇంటినీ తప్పిపోకూడదని చెప్పారు.యాప్న ఎలా ఉపయోగించాలో మరియు వారి చిరునామా, ఫోటోలు, పురుషులు, మహిళలు మరియు మూడవ లింగం సంఖ్య, 17o కానీ 18 ఏళ్లు నిండని ఓటర్ల జాబితా మరియు ఏవైనా మార్పులు ఉంటే ఎలా చేయాలో బిల్ ఓ లకు సూచింసారూ. శిక్షణా సమయంలో బిల్ ఓ ల పాత్రలు మరియు బాధ్యతలు మరియు వారి సహకారాన్నిఅందించాలని ప్రత్యేక సారాంశ సవరణ యొక్క ప్రాముఖ్యతను రిసోర్స్ పర్సన్ కూడా హైలైట్ చేశారు. కొత్త సాంకేతికత మరియు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ సేవల లభ్యతతో, ఓటర్ల జాబితా యొక్క నాణ్యత మరియు ఖచ్చితత్వాన్ని మెరుగుపరచగలరని చెప్పారు

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఎంఈఓ వై రమేష్ తో పాటు అంగన్వాడి వర్కర్లు ఆశ వర్కర్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు




## రఘునాథపల్లి లో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

జనగామ జిల్లా/రఘునాద పల్లి/( అక్షరం న్యూస్ )జూలై 04: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కురుమ యువ చైతన్య సమితి అధ్యకుడు పేర్నె రవి అన్నారు. తెలం గాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడి కొమురయ్య 79వ వర్తంతి సందర్భంగా మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి కురుమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేర్ని రవి మాట్లాడుతూ భూస్వాముల ఆగడాలను అడ్డుకోని వారి గూండాల తూటాలకు అనువులుబాసిన తెలంగాణ రైతాంగ సాయుద పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గుండా వెంకటయ్య, మాళ్ల యా కయ్య, ద్యావర మహేందర్, మరాటి జంపయ్య, ద్యావర యాకయ్య, పేర్నె వీరస్వామి ప్రసాద్, లెనిన్, శ్రీదర్, అనిల్, నరయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక ప్రణాళిక సాధనకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు**

**-పాఠశాల వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలి**

**-ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, జూలై -04 అక్షరం న్యూస్



ప్రతి పాఠశాల తమ వార్షిక ప్రణాళిక సాధనకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి హెడ్ మాస్టర్ పాఠశాలలో చదివే పిల్లలు విద్యా సంవత్సరం ముగిసే నాటికి కనీస విద్యా ప్రమాణాలు కలిగి ఉండేలా చూడాలని అన్నారు. మ్యాథ్స్ డివిజన్ 60 శాతం, ఆంగ్లం రాయడం, చదవడం తెలుగు చదవడం వంటి విద్యా ప్రమాణాల సాధనకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగితే ఆటోమేటిక్ గా పాఠశాలల పట్ల ప్రజలలో విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఓదెల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఫేషియల్ రికగ్నైంట్ సిస్టం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. మండలంలోని పాఠశాలలో టీచర్లు సమయపాలన పాటించాలని అన్నారు. టీచర్లకు సెలవులు మంజూరు విషయంలో నిబంధనలు పాటించాలని, ఒకేసారి టీచర్లు అంతా సెలవులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బోధన ఎలా ఉంటుంది, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఇంకా ఏ చర్యలు తీసుకోవాలి ఇలాంటి అంశాల పై రివ్యూ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు సంయుక్తంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులు వర్క్ బుక్స్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ షెడ్యూల్ ప్రకారం జరగాలని తప్పనిసరిగా 60 శాతం తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారుఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీకి ఐదుగురువిద్యార్థుల ఎంపిక





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 4/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణంలోనిమోడల్ స్కూల్ కు చెందిన ఐదుగురు విద్యార్థినిలు త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయినట్లు ప్రిన్సిప ల్ తోట గాంధీ శుక్రవారం ఒక ప్రకటనలో తె లిపారుట్రిపుల్ ఐ టి కిఎంపికైనవారిలో పిం కీభాయిమానస అంజలి అక్షర పావని లు ఉన్నారుఈసందర్భంగా పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీకి ఎం పిక కావడం పట్ల విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయ బృందంఅభినందించారు

## ఖర్గే సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 4/అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరా బాదులో ఏర్పాటు చేసిన జై బాపూ జై సం విధాన్ ఆత్మీయ సమ్మేళనానికి ఎల్లారెడ్డి ఎ మ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మే రకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కు రుమ సాయిబాబా ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుహైద రాబాద్ కు భారీగాతరలి వెళ్లారు సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే పాల్గొని గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి దిశానిర్దేశం చేస్తారని తెలిపారు తరలివెళ్లిన వారిలో వి విధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తెలంగాణ గ్రామ మండల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యుల సమావేశం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కటిక కిరణ్ కుమార్, ఎర్రి కృష్ణారావు, భూక్యా అంజయ్య, సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ ఎస్కే జమాల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు,



# కాంగ్రెస్ హామీలపై ఆటో డ్రైవర్ల అసంతృప్తి



**మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వానికి గుణపాఠం ఆటో యూనియన్ జేఏసీ హెచ్చరిక**

**పెద్దపల్లి టౌన్ జూలై 04 అక్షరం న్యూస్**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆటో డ్రైవర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ఆరోపించారు శుక్రవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో పెద్దపల్లి జిల్లా ఆటో యూనియన్ జేఏసీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద రవికుమార్ గాజుల ముఖేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించడం వల్ల తమ జీవితాలు అగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, నెలకు రూ.12 వేల ఆర్థిక సహాయం ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటి అనేక వాగ్దానాలు చేశారని ఈ హామీలను నమ్మి ఆటో డ్రైవర్లు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేరలేదని యూనియన్ నాయకులు మండిపడ్డారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం ఆటో డ్రైవర్ల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిందని వారు వాపోయారు ఈ పథకం అమలుతో తమ ఆదాయం పూర్తిగా తగ్గిపోయిందని ప్రభుత్వం దీని గురించి తెలిసినా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు భవిష్యత్తుపై అభద్రతాభావంతో ఇప్పటివరకు వంద మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని వారు వెల్లడించారు రాబోయే కేబినెట్ సమావేశంలో తమ సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూనియన్ నాయకులు కోరారు సంక్షేమ బోర్డు ఏర్పాటు రూ.12 వేల ఆర్థిక సహాయం వంటి తమ ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్ ఎంపీటీసీ%అ%జెడ్పిటిసి కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల్లో తమ బలాన్ని ప్రదర్శిస్తామని హెచ్చరించారు స్థానిక ఎన్నికలకు ముందు మంచిర్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించి తమను మోసం చేసిన వారికి వ్యతిరేకంగా రాజకీయ నిర్ణయం తీసుకుంటామని వారు స్పష్టం చేశారు అలాగే ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించి,ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని యూనియన్ పిలుపునిచ్చింది.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేకుంట్ల సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి చిలుముల కుమార్ తొగరి సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుధాల సదానందం,జిల్లా కోశాధికారి లంకెల వెంకటేష్ బి పవర్ హౌస్ అడ్డ ప్రధాన కార్యదర్శి ఎస్.కె జబ్బార్ గడ్డపల్లి గ్రామ అధ్యక్షులు బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందిగా బాధ్యతలు నిర్వర్తించాలి

### పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య



**పెద్దపల్లి టౌన్ జూలై 4 అక్షరం న్యూస్**

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందిగా బాధ్యతలు నిర్వర్తించాలని పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య అన్నారు. పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలు, సిబ్బందికి ఎన్నికల నిబంధనలు నిర్వహణ తీరుపై అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే పెద్దపల్లి మండలంలోని బూత్ స్థాయి అధికారులకు పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వో సూపర్‌వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని చెప్పారు ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8ల విచారణ, నివేదిక సమర్పించడం, బూత్ లెవల్ అధికారి యాప్ వాడకం, ఓటర్ల జాబితా శుద్ధీకరణపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆ దిశగానే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల పరిధిలోనే విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్, నాయిబ్ తహసీల్దార్ విజేందర్, ఎన్నికల విభాగం నాయిబ్ తహసీల్దార్ రవిందర్, మాస్టర్ ట్రైనర్‌లుగా హెచ్ ఎంలు పురుషోత్తం, ఆగయ్య, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజలంతా అనుమానితుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి



### - పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బి.మల్లేశ్

పెద్దపల్లి రూరల్ జూలై 4 అక్షరం న్యూస్

గ్రామాల్లో అనుమానితుల పట్ల యువతీ యువకులతోపాటు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బీ.మల్లేశ్ సూచించారు పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేటలో గ్రామస్తులతో స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లోకి ఎవరైన అనుమానిత వ్యక్తులు వచ్చి సంచరించినట్లు అనుమానం వస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయంలో 100 కాల్ చేస్తే పోలీస్ శాఖపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరగాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు ప్రధానంగా గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా సహకరించాలని సూచించారు. అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్తున్న సమయంలో చుట్టపక్కల వారికి, పోలీసులకు సమాచారం అందిస్తే నిఘా ఉంచేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం "ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం" ప్రారంభం

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రాజెక్టు శక్తి పై సంబంధిత అధికారులతో సమీక్ష




### నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-4 అక్షరం న్యూస్:**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం "ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం" ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రాజెక్టు శక్తి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రాజెక్టు శక్తి కార్యక్రమం అమలు కోసం పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లా పాఠశాలల్లో విద్యార్థులు తమ పాఠశాలలను సురక్షిత, గౌరవ భరితమైన స్థలంగా భావించి, సమానంగా పాల్గొనే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించబడిందని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మీయత భావం (%ావఅంవ శీట దీవశ్రీశీఅస్త్రఱఅస్త్ర%) పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లింగ భేదం లేకుండా తరగతులలో, పాఠశాల కార్యకలాపాలలో సమానంగా పాల్గొనడానికి అవకాశం కల్పించబడుతుందని, ప్రతి విద్యార్థి గౌరవించబడినట్టు, అంగీకరించబడినట్టు, చేర్చబడినట్టు, మద్దతు లభిస్తున్నట్టు అనుభూతి చెందే వాతావరణాన్ని పాఠశాలల్లో ఏర్పరచడమే దీని లక్ష్యమని అన్నారు.పాఠశాలోని హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కూడా తాము గౌరవించబడినప్పుడు, అంగీకరించబడినప్పుడు తమలో ఉత్తమతనం బయటపెడతారని, అదే విధంగా విద్యార్థులకూ అదే అవకాశాన్ని కల్పించాలని, పాఠశాల వారికో సురక్షిత స్థలంగా అనిపిస్తే మాత్రమే వారు ఉత్సాహంతో తరగతులకు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదటి దశగా డేటా సేకరణ చేపడుతున్నారని , విద్యార్థుల భావజాలాన్ని అర్థం చేసుకోవడానికి, అవసరాలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించబడుతోందని, ఇందులో డేటా ఎలా సేకరించాలి, దాన్ని ఎలా విశ్లేషించాలి అనే

## పొట్యాల గ్రామ జిల్లా పరిషత్‌హై స్కూల్లో బాలికలకు ఆన్లైన్ మోసాలు డ్రగ్స్ పై అవగాహన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్గాన్ మండలం, పొట్యాల లోని జిల్లా పరిషత్ హై స్కూల్ , విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు హెడ్ మాస్టర్ సంగీత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంతో గొప్ప వ్యక్తిత్వం.. ఎన్నో పదవులు..

### - ఉత్తమ విలువలు కలిగిన మహనీయుడు రోశయ్య

### - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 50 ఏళ్లు క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉన్నా వివాద రహితుడిగా పేరు పొందారని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.కొణిజేటి రోశయ్య గారి 92వ జయంతి వేడుకలు రామగుండము పోలీస్ కమీషనరేటులో ఘనంగా జరిగాయి. రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కొణిజేటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎంతో గొప్ప వ్యక్తిత్వం.. ఎన్నో పదవులు.. ఉత్తమ విలువలతో.. ఆ పదవులకే వన్నెతెచ్చిన రాజకీయ దురంధరుడు రోశయ్య గారు అని అన్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో అందరివాడు, ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా రోశయ్య సేవలు అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ .భీమేశ్ ,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్ , ఎ ఓ శ్రీనివాస్ సూపరిన్ డింట్ లు సందీప్, ఇంద్రసేనా రెడ్డి, సంధ్య , ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, అర్మ్‌డ్, స్పెషల్ పార్టీ, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొనాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూ స్**

కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జూలై 9 న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతు కుందన పల్లి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ డిపో ల వద్ద కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మికులను బలివ్వడానికి 4లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని , పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల్ని రక్షించు కోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని అన్నారు 4 లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనం రూ 26 వేలు,కనీస పెన్షన్ 9వేలు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ నిలిపివేయాలని,తదితర డిమాండ్లపై జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏం రామాచారి రవీందర్, ఆలేటి మోహన్ పాల్గొన్నారు

## రామగుండం నగరంలో డ్రై డే ఫ్రైడే నిర్వహించిన మున్సిపల్ అధికారులు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అన్ని డివిజన్ లలో శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించారు. గంగా నగర్ లో నిర్వహించిన డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ దోమల లార్వా పెరగడానికి అవకాశం ఉన్నందున కూలర్ లలో , పాత టైర్ లలో , కొబ్బరి చిప్పలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని స్థానికులకు అవగాహన కల్పించారు. ఫైవ్ ఇంక్ లైన్ ప్రాంతంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని డిప్యూటీ కమిషనర్ సందర్శించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమీప%శీ%లోని 5 ఇంక్ లైన్ పార్క్ ప్రజా మరుగు దొడ్డి లో సౌకర్యాలను కూడా ఆయన పరిశీలించారు . ఆవరణ అంతా శుభ్రం చేయించారు. ఆ తరువాత గౌతమి నగర్ రోడ్డులో ముళ్ళ చెట్లు , పొదల తొలగింపు పనులను కూడా ఆయన పరిశీలించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గుంతలు పూడ్చడం , ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , వార్డు అధికారులు , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , ఆర్ పి లు , సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.



# అంతర్గం ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన బీజేపీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



అంతర్గం మండలంలో గురువారం జరిగిన ట్రాక్టర్ యూనియన్ ఎన్నికలు విజయవదంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో వివిధ పదవుల కోసం పోటీ చేసిన అభ్యర్థులలో పలువురు విజయం సాధించారు. గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులను బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ హృదయపూర్వకంగా అభినందించారు. ఈ ఎన్నికల్లో అలకుంట మల్లేష్ అధ్యక్షుడిగా ఎన్నుకోగా, బాణాల కార్తిక్, అలకుంట రాజయ్యలు ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఒల్లేపు సారయ్య, కోశాధికారులుగా తాపల్ల రవి, లోకిని వెంకటేష్, కార్యదర్శులుగా రాపాక సమ్మయ్య, అలకుంట అశోక్ పదవులు చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు బోడకుంట సుభాష్ మాట్లాడుతూ%"ట్రాక్టర్ యజమానులు మరియు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ నిరంతరం కృషి చేయాలి. మండల ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యవర్గం పని చేయాలని ఆశిస్తున్నాం. వారి హక్కులను పరిరక్షించేందుకు భారతీయ జనతా పార్టీ పూర్తిగా మద్దతుగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలు యూనియన్ కార్యకలాపాల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకురావాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద 123వ వర్ధంతి వేడుకలు ...

## వాసవ్య విద్యాలయం లో వ్యాసరచన పోటీల నిర్వహణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వామి వివేకానంద 123 వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని, ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గోదావరిఖని రమేష్ నగర్, వాసవ్య విద్యాలయంలో శుక్రవారం స్వామి వివేకనంద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణములోని స్వామి వివేకానంద విగ్రహం కు కార్యక్రమం కు ప్రత్యేక అతిథులు గా తెలంగాణ అవతరణ పత్రిక ఎడిటర్ పి. రామకృష్ణ కిషోర్ యాదవ్, వడ్డేపల్లి శంకర్ టీబీజీకేఎస్ ఆర్జీ -1 ఏరియా పూలమాలలు వేసి, విద్యార్థులతో ఒక్క నిమిషం పాటు మౌనం వహించి నివాళులు అర్పించారు. అనంతరం వడ్డేపల్లి శంకర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడినారు. స్వామి వివేకానంద ఆధ్యాత్మికంగా, సామాజికంగా దేశానికి చేసిన సేవలను ఆయన వివరించినరు. ప్రతి ఒక్క విద్యార్థి స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవలు అందించాలన్నారు. మన భారతదేశ సాంస్కృతి, సాంప్రదాయాలను, ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని ఆయన తెలిపారు. ఆ మహనీయుని జయంతి వేడుకలను యువజనోత్సవాలుగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రాంతానికి దేశానికి పేరు తీసుకురావాలని ఆయన వివరించారు. అనంతరం వాసవ్య విద్యాలయంలోని విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా పెన్నులు బహుకరించి స్వామి వివేకానంద జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు తెలంగాణ అవతరణ పత్రిక ఎడిటర్ పి. రామకృష్ణ కిషోర్ యాదవ్,ధనురాజ్ యాదవ్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు వడ్డెపెల్లి రాంచందర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన దాసరి. స్వప్న మహేష్...

## శాలువాతో ఆత్మీయ సత్కారం

## జాతీయ స్థాయి భారతీయ నృత్య, కళోత్సవాలకు ఆహ్వానం...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్ జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ ని శుక్రవారం పి ఎన్ టి పి సి జ్యోతిభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఆత్మీయ సత్కారం చేసారు. ఆ తరువాత ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గురించి ఆయనకు వివరించి త్వరలో ఢిల్లీలో జాతీయస్థాయిలో నృత్య, కళోత్సవాలు నిర్వహించడానికి సన్నద్ధం చేస్తున్నామని ఆ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రావాలని ఆయనకు ఆహ్వానం అందించారు. అలాగే పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల స్మారక కార్యక్రమాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని వాటికి కూడ ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని హాజరుకావాలని మర్యాదపూర్వకంగా ఆహ్వాన వినతి పత్రం అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్. జి.-1ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, తెలంగాణ అవతరణ పత్రిక పి. రామకృష్ణ కిషోర్ యాదవ్ లు ఉన్నారు.

# విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు

## చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు

## సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు

**పెద్దపల్లి టౌన్ జూలై 04 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు నిరుద్యోగులకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను విస్మరించిందని అన్నారు అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఏటా రెండు లక్షల ఉద్యోగాలిస్తామని యూత్ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని హామీలిచ్చి రేవంత్ సర్కారు నిరుద్యోగులను నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హైదరాబాదులో తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే ఉద్యోగాలు రావని కాంగ్రెస్‌కు ఓటేస్తే 2 లక్షల జాబ్‌లు వస్తాయని కోదండరాం ఆకునూరి మురళి నూరిపోసింద్రు అని కాంగ్రెస్‌కు ఓటేస్తేనే న్యాయం జరుగుతుందని చెప్పిన కోదండరాం ఆకునూరి మురళి లాంటి మేధావులు రియాజ్ బల్మూరి వెంకట్ లాంటి ఎన్ఎస్‌యూఐ నేతలు పదవులు రాగానే పెదవులు మూసుకున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఓట్ల కోసం నిరుద్యోగుల చుట్టూ తిరిగారని రాహుల్‌గాంధీని తీసుకొచ్చి మాయమాటలు చెప్పించి గద్దెనెక్కిన తర్వాత ప్లేటు ఫిరాయించిండని 18 నెలల్లో కేవలం 11 వేల ఉద్యోగాలే ఇచ్చి 60 వేలని అబద్ధాలు చెప్తున్నారని జాబ్‌క్యాలెండర్ ఇస్తామని అసెంబ్లీలో ప్రకటించిన మాటకు విలువలేకుండా పోయిందని ఎద్దేవా చేశారు అధికారం కోసం నిరుద్యోగులకు రేవంత్ అడ్డగోలు హామీలిచ్చింద్రు సరూర్‌నగర్‌లో సభ పెట్టి ప్రియాంక గాంధీతో యూత్ డిక్లరేషన్ ఇప్పించిండని అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగ యువతకు 4వేల భృతి ఇస్తామని ఎన్నెన్నో హామీలు ఇచ్చారని ఏడాదిన్నర దాటినా ఏ ఒక్కటీ అమలు చేయడంలేదన్నారు ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి నిరుద్యోగుల గొంతులు నొక్కాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని అరెస్టు చేసిన నిరుద్యోగులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతుంది అని స్పష్టం చేశారు



# ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లను నిర్వీర్యం చేసేందుకే హార్ట్ ఫుల్ నెస్ సంస్థతో ఒప్పందం

## గుర్తింపు సంఘం ఈ ఒప్పందంపై గొంతు విప్పా

## సుదీర్ఘ అనుభవం, కోట్లాది మొక్కలు నాటిన సింగరేణి సంస్థ ఆ బాధ్యతను స్వచ్ఛంద సంస్థకు అప్పగించడంలో అంతర్యం ఏమిటి

## ప్రగతిశీల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

120 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవం గల సింగరేణి, సింగరేణి సంస్థలో ప్రత్యేకంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ కొనసాగుతుండగా ఆ బాధ్యతలనుంచి తప్పించుకునేందుకు, ఆ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నాం అని ప్రగతిశీల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ చర్య వెనుక తమ బాధ్యత నుంచి సింగరేణి తప్పుకునే ఆలోచనలు, కుట్ర కోణాలు కూడా దాగి ఉన్నట్లు అనుమానిస్తున్నాం. దానిలో భాగంగానే ఇటీవల ఫారెస్ట్ డిపార్ట్మెంట్కు ఏజీఎం స్థాయి పోస్టును భర్తీ చేయలేదని భావిస్తున్నాం అని అన్నారు.సింగరేణి గని ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ మరియు అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా హెచ్ సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా మరియు పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందనీ వివరించారు. గురువారం హైదరాబాద్ కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ నుండి సీఎండీ ఎన్. బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతోంది కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై గుర్తింపు సంఘం గొంతు విప్పాలని కోరుతున్నాం. సింగరేణి సంస్థ స్వచ్ఛంద సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని పునస్సమీక్షించుకోవాలని వసరమైతే రద్దు చేసుకోవాలని, సింగరేణి పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను సింగరేణి సంస్థనే తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆయన కోరారు.



# సిమ్స్ ఒలంపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు ఘన సన్మానం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 04 అక్షర న్యూస్:**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థు లు సిమ్స్ ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ సెమ్స్ ఒలంపియాడ్ ఫలితాలలో హిమ వర్షిణి ఆల్ ఇండియా లెవల్ నేషనల్ 2వ ర్యాంకుతో పాటు 5000/- రూ.లు, నిఖిల్ రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు తో పాటు 1250/- రూ.లు, సాయి వర్షిణి జోనల్ స్థాయి 1వ ర్యాంకు, అశ్వంత్ జోనల్ స్థాయి 3వ ర్యాంకు, సహస్ర జోనల్ స్థాయి 5వ ర్యాంకు, ప్రజ్ఞయ జోనల్ స్థాయి 5వ ర్యాంకులు సాధించగా వారిని హైదరాబాదులోని బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ నిర్వాహకులు అరకాల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ. తమ ఫౌండేషన్ ఉన్నత ప్రమాణాలతో కూడిన పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు అన్ని రకాల పోటీ పరీక్షలను తట్టుకునేలా సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ సంద ర్భంగా విజేతలైన విద్యార్థులను శాలువతో సత్కరించి మెమెంటులతో పాటు నగ దు బహుమతిని అందజేశారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో కూడా ఘనంగా సన్మానించారు. ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి శ్రీసీతారామ సేవా సమితి భరోసా..!

**జ్యోతి నగర్ జులై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



బార్బర్‌గా కులవృత్తి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటూ సాఫీగా సాగిపోతున్న వారి జీవితాన్ని రోడ్డు ప్రమాదం అంధకారంలోకి నెట్టేసింది. నాలుగు పదులు కూడా నిండని భర్త మంచానికి పరిమితం కాగా, అతడికి వైద్యం చేయించేందుకు ఆ ఇల్లాలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. అప్పులు చేసి మరీ అతడికి వైద్యం చేయించారు. కానీ రోడ్డు ప్రమాదంలో మెడనరాల సమస్యతో కాళ్ళు, చేతులు చచ్చు పడిపోయాయి. స్పైనల్ కార్డు ఆపరేషన్ చెయ్యాలని డాక్టర్లు సూచించారు. ప్రస్తుతం కుటుంబ పోషణ భారంగా మారడంతో ఆ కుటుంబం దాతల సాయం కోసం ఎదురు చూస్తోంది. విషయం తెలిసిన రామగుండం ఎన్టీపీసీ చెందిన శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో ప్రతినిధురాళ్ళు కంది సుజాత, కొండు రమ తదితరులు శుక్రవారం బాధితున్ని నేరుగా పరామర్శించారు. గోలివాడ చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రాంతానికి చెందిన బంధుగుల భీమేష్ అనే యువకుడు, హెయిర్ కటింగ్ షాప్ లో బార్బర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో భీమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. మెడనరాలు దెబ్బతినడంతో రెండు కాళ్ళు, రెండు చేతులు చచ్చు పడిపోయాయి. మంచానికే పరిమితమయ్యాడు. స్పైనల్కార్డ్ ఆపరేషన్ చెయ్యాలని వైద్యులు సూచించారు. అప్పటికే అప్పులు చేసి వైద్యం అందించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో తల్లడిల్లుతున్న కుటుంబం దీనస్థితిలో ఉంది. విషయం తెలిసిన వెంటనే కుటుంబాన్ని తోచిన విధంగా ఆదుకొని, కుటుంబానికి మానసిక ధైర్యం కల్పించడానికి నేరుగా కుటుంబాన్ని కలుసుకున్నట్లు చంద్రకళ వివరించారు. ఈ సందర్భంగా , 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసినట్టు తెలిపారు. మానవతా దృక్పథంలో దాతలు స్పందించి భీమేష్ కు ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు.

# మాజీ గవర్నర్ రోశయ్య జయంతి జరిపిన నగరపాలక సంస్థ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , తమిళ నాడు , కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి పురస్కరించుకొని శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ షాభాజ్ . సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత వివేకానందుని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

## నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

అంతర్జాతీయ వేదికలపై భారతీయ తత్వాన్ని చాటిన మహోన్నత ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద అని నేషనల్ ఎస్సీ కమిషన్ న్యూఢిల్లీ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ అన్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత ఈదునూరి శంకర్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి జ్యోతిభవన్ లో శుక్రవారం స్వామి వివేకానంద వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అతిథిగా వడ్డేపల్లి రాంచందర్ పాల్గొని వివేకానందుడు చిత్రపటానికి పూలమాల తో ఘనంగా నివాళులర్పించినారు. అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు ఆదర్శాలుగా తీసుకొని ఎస్సీ కమిషన్ న్యూఢిల్లీ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ అన్నా వివేకానందన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి నివాళు లర్పించడం జరిగింది జాతీయ యువజన అవార్డు గ్రహీత ఈదునూరి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల లో మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు దొంతుల శ్రీనివాస్ ఈదునూరి శ్యామ్ ఎలకంటి సుధీర్ వడ్డేపల్లి తిరుపతి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి రూరల్ జూలై 4 అక్షరం న్యూస్,బీ**

మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు రేపు నిర్వహించనున్న క్యాంపస్ ప్లేస్మెంట్స్ బ్రోచర్ని ఆవిష్కరించారు ప్రముఖ కంపెనీలు అయినటువంటి ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ ను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నటువంటి ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ విద్యార్థులు అర్హులుగా పేర్కొన్నారు .కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వినయాన్ని అలవర్చుకోవాలి

## – డిఈవో భోజన్న

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 04**



విద్యార్థులు విద్యతో పాటు వినయాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాధికారి భోజన్న అన్నారు. మండలంలోని వెల్లి మోడల్ స్కూల్లో నిర్మించే ఇంకుడు గుంత నిర్మాణ పనులను డిఈవో భోజన్న శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వినయం అలవరు చుకోవాలని, తద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మార్గం సుగమమవుతుందని సూచించారు. పాఠశాలలో ఇంకుడు గుంత ఉండాల్సిన అవశ్యకతను వివరించడంతో పాటు పదవ తరగతిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, మల్లెం శ్రీదర్, కటా రాజు, శ్రీను, రవి, విజయ, శశికుమారి, జయశ్రీ, పార్వతి, సౌజన్య ప్రియ, పిఈటీలు రాజయ్య,వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూలై 04:**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగే కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుక్రియాశీల కార్యకర్తల సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్నందున రఘునాదపల్లి నుండి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, ఇబ్రహీం పాష, మినుముల వెంకట రెడ్డి, పర్శ సిద్దేశ్, పేర్నె రవి. తోటకూరి రమేష్, కడారి రవి, రంగో జు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మైనారిటీ గురుకుల కళాశాలను సందర్శించిన మండల విద్యాధికారి









**కామారెడ్డి/ఎల్లారెడ్డి/జూలై 4/అక్షరం న్యూస్:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలం గాణ మైనారిటీ గురుకుల కళాశాలనుజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఆదేశాలమేరకు మండల విద్యాధికారి ఎల్లయ్య శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన వి ద్యార్థులతో మాట్లాడి కళాశాల తరగతి గ దులను హాస్టల్ భవనాన్ని పరిశీలించారు డైనింగ్ హాల్ స్టోర్ రూమ్ మరుగుదొడ్లు త దితరవి తనిఖీ చేసి భోజన తయారీకి సం బంధించిపలుసూచనలుజారీచేశారువిద్యా ర్థులకుఅందించే ఆహారంఆరోగ్యంవిషయం లో జాగ్రత్తలు పాటిస్తూ నాణ్యతతో కూడిన భోజనం అందించాలని శుచి శుభ్రత పాటిం చాలని సూచించారుస్నానాలగదులుమరు గుదొడ్లు నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు వర్షాకా లం దృశ్య సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని కళాశాల పరిసరాలలో తీసుకో వలసిన చర్యలపై స్టాఫ్ నర్స్ కుసూచనలు ఇచ్చారు దోమల నివారణకు ఫాగింగ్ కొర కు మున్సిపాలిటీ అధికారులకులెటర్ జారీ చేశారు కళాశాల/ హాస్టల్ లో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలపై తన సంతృప్తి ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశా ల ప్రిన్సిపల్ ఇంతియాజ్ అలీ కళాశాల బో ధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొ న్నారు

# వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవం..

## – ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జూలై 4 (అక్షరంన్యూస్)**





తల్లాడ మండలంలోని కేశవా పురం గ్రామంలో శుక్రవారం రేణుక యల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం కోటిరెడ్డి, వజ్రాల రాంరెడ్డి, పోయింది గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లాను పరామర్శించిన రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 4**

హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా రఘునాథపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారంకలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వై కుమార్ గౌడ్, జనగామ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్,మండల నాయకులు చింతల బాలకృష్ణ, యెడ్ల బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాలుగోన్నారు.

# పరాయి పంటలు వద్దు

## మన పంటలు మనమే పండించుకుందాం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పామ్ ఆయిల్ దిగుమతి పై సుఖాన్ని పెంచడం వలన దేశంలోని లక్షలాదిమంది వంట నూనెల పామ్ ఆయిల్(ఆయిల్ ఫామ్) వినియోగదారులపై ఆర్థిక భారం పడుతుందని తెలంగాణ రాష్ట్ర గాండ్లకులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కం మారుతి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల 16.5 శాతానికి తగ్గించిన దిగుమతి సుంకాన్ని గతంలో మాదిరిగా 44 శాతానికి పెంచాలని, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి లేఖ రాసినట్లు పత్రికల ద్వారా తెలియ చేశారు.దిగుమతి సుఖం తగ్గించడం వలన రాష్ట్రంలోని పామ్ ఆయిల్ సాగు రైతుల గెలల ధర తగ్గుతున్నందున రైతులు నష్టపోతారని ,రాష్ట్రంలో 78,870 హెక్టాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఆయిల్ ఫామ్ విత్తనాలు ఇక్కడివి కావు ఇక్కడ మొలకెత్తవు. ఇండోనేషియా, మలేషియా, కోస్తారీకా, థాయిలాండ్ ఇతర దేశాలలోనీ వారి నర్సరీలలో మొలకెత్తించిన మొక్కలనుప్రభుత్వం వారిచే అనుమతి పొందిన ఆయిల్ ఫామ్ మిల్లుల గుత్తేదారులు దిగుమతి చేసుకొని వాళ్ళ నర్సరీలో పెంచి రైతులకు అందిస్తున్నారని జక్కం మారుతి వివరించారుప్రభుత్వం వారే ఆయిల్ ఫాం సాగుకు రైతులను ప్రోత్సహిస్తూ రాయితీపై మొక్కలను అందిస్తూ,ఎకరానికి నిర్వహణ ఖర్చుల క్రింద 5000 రూపాయలకు పైగా నాలుగు సంవత్సరాల పాటు ఉచితంగా అంది ఇస్తుంది .ఆయిల్ ఫామ్ సాగు రైతులకు గుప్తాదారులే ఇచ్చుకోవలసి ఉండగా ప్రభుత్వమే, ప్రోత్సహిస్తూ గుత్తేదారులకు లాభం కలిగే విధంగా ప్రోత్సహిస్తుంది.బలవర్ధకమైన,పోషకాలు అధికంగాఉన్న దేశీయ వంటనూనెల సాగులో నువ్వులు, వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, కుసుమలు ,ఆవాలు, కొబ్బరి , పండించే రైతులు తగ్గి, ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆయిల్ ఫామ్ పంటలు పండ్లిన్న వారు ముందుకు రావడం వలన ఆరోగ్యకరమైన దేశీయ వంటనూనె పంటలు తగ్గివంటనూనెల వ్యాపారం గుత్తేదారుల చేతిలోకి వెళ్లి వంట నూనెలు పెరుగుటకు దారితీస్తుంది.ఆయిల్ ఫామ్ రైతులకు ఏ విధంగా రాయితీలు ఇస్తున్నారో, అదే విధంగా దేశీయ వంట నూనె విత్తనాలైన నువ్వులు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు కుసుమలు ఆవాలు, కొబ్బరి పంటలు పండించే రైతులకు రాయితీ ఇవ్వడం వలన వారు ముందుకు వచ్చి అధిక ఉత్పత్తి కోసం రెండు పంటలు పండించడం వలనచిన్నపాటి మర మిల్లులు, ఎద్దుల గానుగల ద్వారా నూనె తీయు కుటీర పరిశ్రమ దారులైనగాండ్లకుల వృత్తి దారులకు, ఇతర సామాజిక వర్గాల వారు నూనె తీయు ఈ వృత్తితో జీవనాధారం పొందుతున్నవేలాది కుటుంబాలకు, అంతే కాకుండా నువ్వులు, వేరుశెనగలతొ తినుబండారాలు చేయు వేలాది కుటుంబ కుటీర పరిశ్రమ దారులకు జీవనోపాధి కలుగు తుంది .ఆయిల్ ఫామ్ పంటలతో, దేశీ యే విత్తనాల పంటలు తగ్గి వేలాది, పై, కుటీర పరిశ్రమ దారులు వీదిన పడనున్నారని జక్కం మారుతి ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర



ప్రభుత్వం వారు దేశావలి నూనె విత్తనాలు పండించే రైతులకు విశేషంగా ప్రోత్సహిస్తూ అధిక రాయితీలు ఇచ్చి మన పంటలు మనం పండించుకోవాలనిపరాయి పంటలకు ప్రాధాన్యత తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కం మారుతి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, మరియు వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గార్లకు విజ్ఞప్తులు చేయుచున్నారు .వినియోగదారుల సంఘాలు దేశావలి నూనె విత్తనాలు పండించే రైతులు , రైతు సంఘాల వారు,స్పందించి ఈ దిశగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని జక్కం మారుతి కోరారు.

# ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు జూలై 9 జరిగే సమ్మెలో పాల్గొనండి.. ఫోరం నాయకుల పిలుపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జులై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు.

ఈ గేట్ మీటింగ్ కు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు హాజరై మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, ముఖ్యంగా కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ అమలు, 12 గంటల పని విధానం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 26 వేల రూపాయల కనీస వేతనం నిర్ణయించాలని, పీఎఫ్ ఈఎస్ఐ పై సీలింగ్ ఎత్తివేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో గతంలో చేసుకున్న అగ్రిమెంట్ను ఉల్లంఘించిందని, 2018 మరియు 2022 అగ్రిమెంట్లో పొందుపరిచిన ప్రమోషన్ పాలసీని ఇప్పటివరకు అమలు చేయడం లేదని, మెడికల్ టెస్ట పేరుతో కార్మికులను మనోవేదనకు గురి చేస్తుందని, కార్మికులను క్యారెక్టర్ సర్టిఫికెట్ తెస్తేనే గేట్ పాసులు ఇస్తామని చెప్పడం దుర్మార్గమైన చర్యని, వెంటనే యాజ మాన్యం ఇలాంటి ఇబ్బందులకు గురి చేసే విధానాలను మానుకొని 65 సంవత్సరాల వరకు కార్మికులను విధుల్లో కొనసాగించాలని, జులై 9 దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని, యజమాన్యానికి ఈ సమ్మె ద్వారా గుణపాఠం చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ గేట్ మీటింగ్లో యునైటెడ్ ఫోరం నాయకులుసీఐటీయూ నాంసాని శంకర్, ఐఎఫ్టియు చిలుక శంకర్, ఐఎన్టియుసి ఎండి జమీల్, బిఆర్టియు ఇజ్జగిరి భూమయ్య, టిఎన్టియుసి ఏ శ్రీనివాస్, నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, టి సత్యనారాయణ మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్, బిజెపి మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనండి..

**టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 /తల్లాడ (అక్షరంన్యూస్)**

ఆర్ఎస్ఎస్ , మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై 9న ఆల్ ట్రేడ్ యూనియన్ ల ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.







జులై 9 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరణ...తల్లాడ లో శుక్రవారం జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారుపాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజల సంపదతో నిర్మించినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తూ,చౌక ధరల కు అంబానీ,అదానీ లకు దార దత్తం చేస్తుందని,కార్పోరేట్ లకు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా సవరణలు చేశారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర ప్రమాదకరమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి ఉపాధి భద్రత, సామాజిక భద్రత లేని నేపథ్యంలో కార్మిక చట్టాలను, హక్కులను హరించడం సిగ్గుచేటు అన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమలలో, సంస్థలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం పెరుగుతున్నదని దీనితో కార్మికుల చట్టబద్ధహక్కులు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కనుమరుగవుతున్నాయని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతు కార్మికుల పై

తీవ్ర ప్రభావం తో కనీస వేతనాలు పెరగకపోగా తరిగిపోతున్నాయని, కార్మిక వర్గ జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, వారి కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రతి కార్మికుడికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ దిగ్గజాలైన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం, ఓలా ఫౌండర్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మాస్క్ లాంటి ధనవంతుల కు తలొగ్గి మోడీ ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధాన స్థానంలో 12 లేదా 13 గంటలు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడానికి, శ్రమ దోపిడి చేయడానికి తహతహలాడుతున్నారని అన్నారు. కేజీబీవీ మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి,గ్రామ పంచాయతీ,మున్సిపల్ వర్కర్స్ పై తీవ్ర పని భారం,తక్కువ వేతనాలు, చెల్లిస్తూ అదనపు పని భారం ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు.దేశంలోని 50 కోట్ల మందికార్మిక వర్గం ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తల్లాడహమాలి బ్రాంచ్ కమిటీ నాయకులు జె వెంకటేశ్వర్లు రాఘవ డి రమణ సిహెచ్ నరేష్ టి శ్రీను వై వెంకటేశ్వర్లు నారాయణ రామకృష్ణ ద్వారక కృష్ణ నాగయ్య బడే మియా సిహెచ్ రాఘవవెంకన్న కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపురంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం..

## ఎల్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు.. మహా అన్నదానంలో పాల్గొన్న భక్తులు..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జూలై, 4**

తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రామంలో శుక్రవారం రేణుక యల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసరావు, తూము వీరభద్రరావు, ఏరువా గోపాలరావు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హెూటల్ యజమానులు కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



## పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి టౌన్ జూలై 04 అక్షరం న్యూస్**

మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో రాగినెడు మరియు రాఘవపూర్ పీహెచ్సి డాక్టర్ల సహకారంతో పెద్దపల్లి పట్టణ హెూటల్ బార్ రెస్టారెంట్లు కూరగాయల మార్కెట్ చికెన్ మరియు మటన్ వ్యాపారస్తులతో సీజనల్ వ్యాధుల పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ఇటీవల కాలంలో నాణ్యమైన భోజనం అందించడం లేదని పలు హెూటల్లపై అనేక ఫిర్యాదులు రావడం జరిగిందని అలాంటి హెూటలను తనిఖీ చేసి జరిమానాలు విధించడం జరిగిందని వర్షాకాలం దృష్ట్యా ప్రతి హెూటల్ బార్ అండ్ రెస్టారెంట్ టిఫిన్ సెంటర్ మరియు ఫాస్ట్ ఫుడ్ యజమానులు మీ యొక్క కిచెన్ మరియు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని మీ వద్దకు వచ్చే కస్టమర్లకు తాజాగా ఉన్నటువంటి నాణ్యమైన భోజనం అందించాలని కుల్లిపోయిన లేదా నిల్వవుంచిన ఆహార పదార్థాలు విక్రయించినట్లయితే జరిమానాలు విధిస్తు మరల ఫిర్యాదులు వచ్చినట్లయితే అట్టి హెూటల్లను సీజ్ చెయ్యడం జరుగుతుంది అని అన్నారు అలాగే పట్టణ వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ మీ దుకాణంలో వెలువడే చెత్తను భద్రపరిచి రోజు రాత్రి మీ వద్దకు వచ్చే మా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అలా కాకుండా రోడ్లపై చెత్తను పడవేసినట్లయితే జరిమానాలు విధించబడతాయని అన్నారు అలాగే ప్రతి దుకాణ యజమాని ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని పాత లైసెన్స్ కలిగి ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మనోహర్ డిప్యూటీ డియం-హెచ్వో డా శ్రీరాములు రాగినెడు మెడికల్ ఆఫీసర్ డా,శ్రావణ్ డా,స్వాతి అర్బన్ పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఎఎన్ఎం లు మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ వ్యాపారస్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో పార్ట్ టైం ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం.. కళాశాల ప్రిన్సిపల్: గాంధీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 4/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పిజిటి గణితశాస్త్రం బోధించేం దుకు అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ తోట గాంధీ శుక్రవారం ఒక ప్రక టనలోతెలిపారు 9వ తరగతి నుండి 12వ తరగతి బోధించడానికి ఎమ్మెస్సీమ్యాథ్స్ బి ఈడి పూర్తయిన వారు అర్హులని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారంఉదయం 10గంటలకు కళాశాలలో నిర్వహించేడెమో క్లాసులకు హాజరుకావాలని తెలిపారు.

# జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లాను పరామర్శించిన రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 4**

హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా రఘునాథపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారంకలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వై కుమార్ గౌడ్, జనగామ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్,మండల నాయకులు చింతల బాలకృష్ణ, యెడ్ల బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాలుగోన్నారు

# కేశవాపురంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జూలై 4 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రామంలో శుక్రవారం రేణుక యల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసరావు, తూము వీరభద్రరావు, ఏరువా గోపాలరావు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్బీ స్టేడియం నందు జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళనం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 /తల్లాడ (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా డా" రాగమయి దయానంద్ శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం నందు జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళనం కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట జిల్లా యువ నాయకుడు అడపా అనిల్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్నూరు కాపుసంఘం అధ్యక్షు డిగా: గాదే తిరుపతి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 4/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డిమున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా గాదె తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీని వాస్ తెలిపారు శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వీకేవి ఫంక్షన్ హాల్ లో ఎల్లారె డ్డి పట్టణ పరిధిలోని31 గ్రామాలకు చెందిన మున్నూరు కాపు సంఘంసభ్యుల సమక్షం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన గాదెతిరుపతి మా ట్లాడుతూ తనపైనమ్మకంతో ఏకగ్రీవంగా ఎ న్నుకున్నందుకు సంఘానికి సభ్యులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి సమస్యల ప రిష్కారానికి కృషి చేస్తానని తెలిపార ఈ కా ర్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గంగాధర్ స భ్యులు నాయిని సాయిరాం నాగం సాయి బాబా గోపికృష్ణ సురేందర్ పేశెట్టి రవీందర్ కిష్టయ్య మామిడి కిషన్ లింగం లక్ష్మణ్ పో శెట్టి వెంకన్న పటేల్ సాయిలు రవి పరంధా ములు తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్లరంగారావుని సన్మానించిన.. సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/ వైరా (అక్షరంన్యూస్)

హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల, గ్రామ అధ్యక్షుల సమావేశం ఎల్బీ స్టేడియం వద్ద ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులను కట్ల రంగారావుని సన్మానిస్తున్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజబింక నారాయణ, మల్లేష్ యాదవ్ లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజశారు.

## చలో హైదరాబాద్

- ఎల్బీ స్టేడియం కు తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు




ఓదెల/ పెద్దపల్లి జులై 4(అక్షరం న్యూస్)

హైదరాబాద్ ఎల్బీ స్టేడియం కు విచ్చేస్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమానికి నికి మండలంలోని వివిధ గ్రామా బూతు స్థాయి కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తలు మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి చీకట్ల మొండయ్య అంబాల కొమరయ్య బోడకుంట శంకర్ తో పాటు భారీ ఎత్తున కార్యకర్తలు వెళ్లారు

## మెడి కవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బద్ధిపల్లి లో ఉచిత వైద్య శిబిరం




కరీంనగర్ /కొత్తపల్లి, జులై 04 (అక్షరం న్యూస్)

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి మండలం బద్ధిపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈ సి జి పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్బంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ. బద్ధిపల్లి గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, రాచమల్ల కరుణాకర్, రాచమల్ల సంజీవ్ , రాచమల్ల సుగుణాకర్ , రాచమల్ల మహేందర్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్,సంజీవ్ , తదితరులు పాల్గొన్నారు.

## చలో సెక్రటేరియట్ పిలుపుతో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



ఓదెల/ పెద్దపల్లి జూలై 04(అక్షరం న్యూస్)

ఓదెలలో బిఆర్ఎస్ యూత్ నాయకుల ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు ఓదెల మండలంలో బిఆర్ఎస్, యూత్,విద్యార్థి నాయకులను హైదరాబాద్ చలో సెక్రటేరియట్ పిలుపులో భాగంగా పోత్కపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన ఎస్సై ఈ సందర్భంగా యువత మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీలతో గద్దెనికి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు నిరుద్యోగులకు ఇస్తా అన్నటువంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తే ఇలా అక్రమ అరెస్టు లు చేయాల్సిన అవసరం ఉండదని ఇకనైనా మేనిఫెస్టో లో పెట్టిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకోవాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని కోరారు.అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మేర్గు మణికంఠ,గడ్డం అజయ్,కుమార్,చెరుకు సాగర్ ఉన్నారు

# వరద విపత్తుల నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధం....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విపత్తుల నష్టాల తగ్గింపుకు మనమంతా కృషి చేయాలి..
- వరద ఉధృతిని సమర్థవంతంగా అంచనా వేయాలి..
- భారీ వర్షాలు కురిసే సమయంలో రైతులు పొలాల వైపు వెళ్లకుండా చూడాలి..
- నీటి వనరుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి..
- ఎన్.డి.ఎం.ఏ. అధికారులతో కలిసి జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూలై 4( అక్షరంన్యూస్)

వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, డి.ఎం. కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ, బి. అనుపమ, టి.జె. సంద్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు వారి పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని, మున్నేరు నదీ పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరా తండలో 150 మందిని ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సంరక్షించాల్సి వచ్చిందని అన్నారు.గత ఏడాది వరదలలో ఆరుగురు చని పోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఇంటికి 10 వేల రూపాయల చొప్పున సహాయం అందించిందని, భారీ ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు.విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వరదల ఉధృతి ఆధారంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, ఏ స్థాయిలో నీరు వస్తే ఏ ప్రాంతాల ప్రజలను తరలించాలో ఎస్.ఓ.పి. తయారు చేసుకున్నామని తెలిపారు. ప్రజల నివాస సమీపంలోనే సురక్షిత ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు. వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు. వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో వరద పరిస్థితులు, నీటి వనరుల నీటి నిల్వలు, మున్నేరు నది ప్రవాహం నిరంతరం మానిటరింగ్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. వరదల సమయంలో ప్రజలు సెల్ఫీ కోసం బయటకు రాకుండా అవగాహన కల్పిస్తున్నామని, విపత్తుల సంఘంలో సాధారణంగా కనిపించే పరిస్థితులు అన్ని నిమిషాల కాలంలో భయంకరంగా తయారు అవుతాయని అన్నారు. వరదల తర్వాత సాధారణ పరిస్థితులను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. ఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో లిఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూలి నీటి వనరులు, చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్ల కింద ఉండి మరణించకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.వరదల సమయంలో పాఠ్య పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు తప్పనిసరిగా మళ్ళీ నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందించాలని అన్నారు. వరద బాధితులకు విద్యా సర్టిఫికెట్లతో పాటు రేషన్ కార్డ్, గ్యాస్ కార్డు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నాలాలు, నదీ ప్రవాహాల మార్గంలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. విపత్తుల వల్ల ఆర్థికంగా ఎంత నష్టం అవుతుందో అంచనా వేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే సమాచారం అందేలా చూడాలని అన్నారు. జూన్ 16న కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారని అన్నారు. జిల్లాలో అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు. లిఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి నగరంలో మురికి కాల్వల, నాలాలను పూర్తి స్థాయిలో పూడీక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి వరదల సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటి కప్పుడు అధ్యయనం చేస్తూ రైతులను సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న 66 విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించామని అన్నారు. చెరువు దగ్గర ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మళ్ళీ పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కోల్పోయిన సర్టిఫికెట్లను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజాస్టర్ సర్వైవర్ గైడ్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప ఆర్థికవేత్త..రాజకీయ నిపుణులు కొణిజేటి రోశయ్య...

- వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి..
- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి 92 వ జయంతి వేడుక..
- కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/ వైరా (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని రాజకీయ నిపుణులని వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొనియాడారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోశయ్య 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ భూమాత కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఏ ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టలేదని, అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కు సంబంధించి ఒక్క రూపాయి లెక్క తప్పకుండా ఏ రంగానికి ఎంత చొప్పున బడ్జెట్ను కేటాయించాం అనే విషయాలపై సంక్షిప్తంగా చెప్పగలిగిన ఏకైక గొప్ప ఆర్థికవేత్త రోశయ్యని కొనియాడారు ..ఈ కార్యక్రమం అనంతరం...కొత్తూరి వెంకటరమణ కుమారుడు కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం నిరుపేద ముగ్గురు కుటుంబాలకి చెందిన మహిళలకు కుట్టు మిషను మరియు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల ప్రసాద రావు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ల గంగాధర్, వెంకట సుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, దొడ్డ సుధాకర్, గజ్జల కృష్ణమూర్తి, నంబూరి వెంకటేశ్వర్లు వజనేపల్లి చక్రధరరావు , కాటేపల్లి ఉపేందర్, రాయల జగదీష్, గ్రంధి విశ్వేశ్వరరావు, పెనుగొండ రామారావు, రంగా సింహాద్రి, అనుమోలు భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ, కొల్లా వెంకట రాంబాబు,యంద్రపూడి శివశంకర్, కొప్పురావూరి శబరినాథ్ వజనేపల్లి రవి , మిట్టపల్లి నాగేంద్రబాబు,సముద్రాల మురళీకృష్ణ,మిట్టపల్లి విజయ్ కుమార్ తెల్లాకుల సందీప్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, గజ్జల భాస్కర్, మిట్టపల్లి భాస్కర్, బండారు భాస్కరరావు, కాజా కృష్ణమూర్తి, జల్లా అవినాష్, గోండేలా శరణ్, డోకుపర్తి మోహన్ కృష్ణ, అనుమోలు రాజేష్, గ్రంధి లక్ష్మీ నరసయ్య భువనగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి..
- గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు..
- మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన
- జిల్లా కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 (అక్షరంన్యూస్)

మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు.వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 (అక్షరంన్యూస్)

శుక్రవారం ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్), పచ్చళ్ల తయారీ, స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శ్రీషిక, సిహెచ్. లోకేష్, శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పి ఎస్ కే ఫుడ్స్ అండ్ స్పైసెస్, ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీ.పి. రెడ్డి ఘీ స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ యూనిట్, పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం, సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్, సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు, షాజీరా, నూడిల్స్, ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం, అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి, హెూటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ లోలి విస్తృత తనిఖీలు చేయగా, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్, వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్ , బెల్లం, నూనె, నెయ్యి, మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు, అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు.లిఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు.

వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు, చాక్లెట్లు నిల్వ ఉంచడం, తయారీ, ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం, సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది.ఎన్టీఆర్ సర్కిల్ లో గల జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, కేక్స్, ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం, ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం, ఈగలతో కూడినటువంటి కేకు ను నిల్వ ఉంచడం, 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రషెస్, గుర్తించి వాటిని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు, డ్రై ఫ్రూట్స్, మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. లిఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## 100% సబ్సిడీతో కంది మినిమం విత్తనాలు సరఫరా



ఓదెల/ పెద్దపల్లి జూలై 04 (అక్షరం న్యూస్)

100% సబ్సిడీతో కంది మినిమం మినీ కిట్ విత్తనాల పంపిణీ చేసిన సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మండలంలో ఎవరికైనా రైతులకు అవసరం ఉన్నట్టయితే కంది మినుము పంటలు పండించే రైతులు వ్యవసాయ విస్తీర్ణం అధికారుల ను సంప్రదించాలని వ్యవసాయ అధికారి ఏవో భాస్కర్ తెలిపారు

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 (అక్షరంన్యూస్)

జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో కే. శ్రీనివాసరావు, ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 (అక్షరంన్యూస్)

బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో మామిడి పాపారావు 30 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ %ఖీజ-××% ఖమ్మం, గౌరవ న్యాయమూర్తి కె. ఉమాదేవి గారు శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తుపల్లి మండలానికి చెందిన 7 ఏళ్ల బాలిక 2023 ఆగస్టు 13 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై సత్తుపల్లిమండలం, కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి పాపారావు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్నిచెప్పడంతో 2023 ఆగస్టు 13న స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో బాలికతల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాప రాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ %×=హాణ% వాదించారు.విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ రామానుజం, ప్రస్తుత ఏసీపీ రఘు, ఇన్స్పెక్టర్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ ఎం .రవి కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

- బతుకు తెరువు కోసం వెళుతున్న వ్యక్తిని లారీ రూపంలో మృత్యు కబళించింది



ఓదెల/ పెద్దపల్లి జూలై 04ంఅక్షరం న్యూస్ ).పోత్కపల్లి

పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో బతుకుతెరువు కోసం వెళుతున్న వ్యక్తిని లారీ రూపంలో మృత్యు కవళించింది లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో తిరిగిరాని లోకానికి వెళ్లిపోయాడు ఈ సంఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యులు రోదనలు నిండంటాయి తల్లితండ్రులు భార్య ఏడుస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మల్లికార్జున స్వామి సమీపంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు లారీ రూపంలో ఒకరిని బలితీస్తుంది మండలంలోని రూపు నారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు గత కొన్ని ఏండ్లుగా కావేరి సీడు అగ్రి సేల్స్ మెన్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకున్నాడు శుక్రవారం ఉద్యోగరీత్యా 10:30 గంటలకు పెగడపల్లికి వెళ్లే క్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో వెనక నుండి వచ్చిన. లారీ తన బైక్ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి భార్య శిరీ ఇద్దరు కుమారులు పెద్దకొడుకు 5 సంవత్సరాలు చిన్న కొడుకు 3 సంవత్సరాలు ఉన్నారని పలువురు తెలిపారు విషయం తెలుసుకున్న పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు అనంతరం డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు అదేవిధంగా లారీని పోలీస్ స్టేషన్ తరలించామని తెలియజేశారు

## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య ఆధ్వర్యంలోగర్భిణీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందుగర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు చేసి వారికిగర్భిణీ సమయంలో తీసుకోవలసిన పోషక ఆహారము, వైద్య పరీక్షలు గురించి వివరించారు.గర్భిణీ స్త్రీలకు సహజ ప్రసవం కావటానికి చేయవలసిన సాధారణ యోగాసనాలు మరియు ఎక్సర్ సైజులు గురించి వారికి తెలియజేశారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ,డా నీలిమ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, కమల ,ఝాన్సీ లక్ష్మి, భద్రమ్మ, యోగా శిక్షణ నిపుణులు శ్రీదేవి మరియు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## జై వాసవి జై జై వాసవి..గొప్ప ఆర్థికవేత్త...రాజకీయ నిపుణులు...

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి
- శే.కొణిజేటి రోశయ్య 92 వ జయంతి...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/వైరా (అక్షరంన్యూస్)

గొప్ప ఆర్థికవేత్త...రాజకీయ నిపుణులు...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ. శే.కొణిజేటి రోశయ్య 92 వ జయంతి సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ భూమాత కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఏ ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టలేదని, అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కు సంబంధించి ఒక్క రూపాయి లెక్క తప్పకుండా ఏ రంగానికి ఎంత చొప్పున బడ్జెట్ను కేటాయించాం అనే విషయాలపై సంక్షిప్తంగా చెప్పగలిగిన ఏకైక గొప్ప ఆర్థికవేత్త రోశయ్యని కొనియాడారు .. ఈ కార్యక్రమం అనంతరం...కొత్తూరి వెంకటరమణ కుమారుడు కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం నిరుపేద ముగ్గురు కుటుంబాలకి చెందిన మహిళలకు కుట్టు మిషను మరియు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల ప్రసాద రావు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ల గంగాధర్, వెంకట సుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, దొడ్డ సుధాకర్, గజ్జల కృష్ణమూర్తి, నంబూరి వెంకటేశ్వర్లు వజనేపల్లి చక్రధరరావు , కాటేపల్లి ఉపేందర్, రాయల జగదీష్, గ్రంధి విశ్వేశ్వరరావు, పెనుగొండ రామారావు, రంగా సింహాద్రి, అనుమోలు భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ, కొల్లా వెంకట రాంబాబు,యంద్రపూడి శివశంకర్, కొప్పురావూరి శబరినాథ్ వజనేపల్లి రవి , మిట్టపల్లి నాగేంద్రబాబు,సముద్రాల మురళీకృష్ణ, మిట్టపల్లి విజయ్ కుమార్ తెల్లాకుల సందీప్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, గజ్జల భాస్కర్, మిట్టపల్లి భాస్కర్, బండారు భాస్కరరావు, కాజా కృష్ణమూర్తి, జల్లా అవినాష్, గోండేలా శరణ్, డోకుపర్తి మోహన్ కృష్ణ, అనుమోలు రాజేష్, గ్రంధి లక్ష్మీ నరసయ్య భువనగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సానబోయిన శ్రీనివాస్ గౌడ్ మృతి ..

- మాజీ ఎంపీ నామ సంతాపం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 (అక్షరంన్యూస్)

తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే నామ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రీనివాస్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు. పలువురు నివాళి బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కూసుమంచి మండల నాయకులు మాల్లీడి వెంకన్న, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, సంజీవ రెడ్డి, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు, స్థానిక నాయకులు నారపాటి రమేష్, అట్లూరి వీరబాబు, వెంపటి ఉపేందర్, గనపారపు శ్రీను, గోనె నాగిరెడ్డి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, దాట్ల ప్రసాద్, మామిళ్ళ సాంబి రెడ్డి తదితరులు ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేట గ్రామం వెళ్లి సానబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున శ్రీనివాస్ బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

## తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్పూర్తితో తెలంగాణ సాధించుకున్నాం...

- దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమంలో
- అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 ( అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, భూస్వామ్య జమీందారు, పెత్తందారు వర్గాల నుండి నాటి నైజాం రజాకారుల అరాచక పాలన నుండి బడుగు బలహీన వర్గాల వారికి వెట్టి చాకిరి నిర్మూలన విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, మరియు ఖమ్మంజిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో జరిగిన దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాటి తెలంగాణ ను ఎందరో మహానుభావులు తమ మానప్రాణాలని త్యాగం చేయడం వల్లనే మనకు వచ్చిందని, దానిలో ప్రధానంగా కురుమ యాదవుల ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య చూపిన పోరాట స్పూర్తి వలన తొలి మలిదశ ఉద్యమాలు జరిగాయని తెలిపారు. నాటి నైజాం రజాకర్ల తొత్తు విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దౌర్జన్యాలకు అరాచకాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుతప్ప సంఘానికి నాయకత్వం వహించిన దొడ్డి కొమరయ్య గూండాల తుపాకీ తూటాలకు ఎదురు వెళ్లి తెలంగాణ తొలి కేకగా అమరవీరుడుగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా దొడ్డి కొమరయ్య నిలిచిపోయారని,అన్నారు. చిత్తారుసింహాద్రి యాదవ్ మాట్లాడుతు దొడ్డి కొమరయ్య త్యాగానికి గుర్తుగా, వారికి గౌరవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కనకబండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్ వాకదాని కోటేశ్వరరావు, చింతల పెద్ద వెంకయ్య, భుక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, శీలం పుల్లయ్య, అల్లిక బక్కయ్య అరవ గంగయ్య, మేకల మల్లికార్జునరావు, బి ఎన్ దేవరాజు, మేడిదల మల్లేష్ కొడకాల ప్రవీణ్ యాదవ్, వీరెల్లి శ్రీనివాస్, ఉమా లక్ష్మీ లక్ష్మణ్, మేకల సాయి, భూక్య హరిదాస్, మరియు తదితరులు పాల్గొన్నారు

## మున్నేరు కాలువొడ్డు పాత బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతి ఇవ్వాలి .. వై విక్రమ్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4( అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని వెంటనే మున్నేరు పాత బ్రిడ్జిపై కార్లు, ఆటోలు, టూ వీలర్స్, తిరగడానికి అనుమతి ఇవ్వాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి, వై. విక్రమ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారి ఏ.పద్మ శ్రీ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వై.విక్రమ్ మాట్లాడుతూ వర్షాకాలంలో గత మూడు రోజులుగా మున్నేరు బ్రిడ్జి మూసివేయడం వలన బైపాస్ రోడ్డుపై ట్రాఫిక్ బాగా పెరిగిందని, దీనివలన వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, లారీలు పెద్ద సంఖ్యలో రావడంతో ట్రాఫిక్ గంట గంటలు లేట్ అవుతుందని, తెలిపారు. తీగల వంతెన నేపథ్యంలో నిలిపివేసిన పాత బ్రిడ్జిపై, తిరిగి రాకపోకలకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. తీగల వంతెన పనులను త్వర త్వరగా పూర్తిచేసి, ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. మూడు రోజులుగా కాలవొడ్డు బ్రిడ్జిపై, పాత బ్రిడ్జిని మూసి వేయడం వలన బైపాస్ రోడ్డు మీద ట్రాఫిక్ పెరిగి, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే ట్రాఫిక్ అధికారులు ఆర్.అండ్.బి అధికారులు, పాత బ్రిడ్జిపై రాకపోకల అనుమతులను ఇచ్చే విధంగా చూడాలని కోరారు. రోజూ రోజుకు నగరం విస్తరణ నేపథ్యంలో కార్లు , టూ వీలర్ లు, ఆటోలు గణనీయంగా పెరుగుతూనే వస్తున్నాయి అని తెలిపారు. రోడ్లు ఇరుకు గా వుండటం వల్ల ట్రాఫిక్ బాగా జామ్ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో రోడ్ లు విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు. ముందు అధికారులు వెంటనే కాల్వొడ్డు పాత బ్రిడ్జి పై రాకపోకలకు అనుమతి ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల తిరుపతిరావు. బోడుబట్ల సుదర్శన్, జీడిగుంట్ల వెంకన్న బాబు, ఎస్కే ఇమామ్, అమరావతి, సిహెచ్ భద్రం, ఎం రెడ్డి, జిల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆధునిక పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థ బలపడుతుంది...

- సామాజిక ఆర్థిక సమానత్వం కోసం ఉద్యమం ..
- ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/వైరా (అక్షరంన్యూస్)

వైరా:- గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థ బలపడుతుంది అని ఆర్థిక, సామాజిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో సమానత్వం కోసం ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం వైరా పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి ఘనంగా నిర్వహించారు . దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఇమ్మడి వీరభద్రం, పల్లె బోయిన కృష్ణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి, భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ ముఖ్ ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో కడివెండి గ్రామం లో ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన చైతన్యం తో తిరుగుబాటు లో భూస్వామ్య గుండాల కాల్పుల్లో అమరుడైన వీరుడు కొమురయ్య అని అన్నారు, దొడ్డి కొమురయ్య అమరత్వం స్పూర్తితో నయా భూ కేంద్రీకరణ కి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, సన్న, చిన్న కారు రైతులు సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు, ఇంటి స్థలాలు, గృహ నివాసం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కార్యదర్శి కామినేని రవి,పాపగంటి రాంబాబు,చిత్తారు మురళి, చిత్తారు కృష్ణ, పల్లె బోయిన వెంకటేశ్వరరావు, నరేంద్ర,మల్లేల మహేష్,దుద్దకూరి కొండలరావు, ఇల్లప్రోలు రాధాకృష్ణ, చేబ్రోలు హరి , పల్లె బోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## జై వాసవి జై జై వాసవి..

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి
- కీ. శే. కొణిజేటి రోశయ్య 92 వ జయంతి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/వైరా (అక్షరంన్యూస్)

గొప్ప ఆర్థికవేత్త...రాజకీయ నిపుణులు...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి

కీ. శే. కొణిజేటి రోశయ్య 92 వ జయంతి సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ భూమాత కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఏ ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టలేదని, అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కు సంబంధించి ఒక్క రూపాయి లెక్క తప్పకుండా ఏ రంగానికి ఎంత చొప్పున బడ్జెట్ను కేటాయించాం అనే విషయాలపై సంక్షిప్తంగా చెప్పగలిగిన ఏకైక గొప్ప ఆర్థికవేత్త రోశయ్యని కొనియాడారు ..ఈ కార్యక్రమం అనంతరం...కొత్తూరి వెంకటరమణ కుమారుడు కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం నిరుపేద ముగ్గురు కుటుంబాలకి చెందిన మహిళలకు కుట్టు

మిషను మరియు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల ప్రసాద రావు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ల గంగాధర్, వెంకట సుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, దొడ్డ సుధాకర్, గజ్జల కృష్ణమూర్తి, నంబూరి వెంకటేశ్వర్లు వజనేపల్లి చక్రధరరావు , కాటేపల్లి ఉపేందర్, రాయల జగదీష్, గ్రంధి విశ్వేశ్వరరావు, పెనుగొండ రామారావు, రంగా సింహాద్రి, అనుమోలు భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ, కొల్లా వెంకట రాంబాబు,యంద్రపూడి శివశంకర్, కొప్పురావూరి శబరినాథ్ వజనేపల్లి రవి , మిట్టపల్లి నాగేంద్రబాబు,సముద్రాల మురళీకృష్ణ,మిట్టపల్లి విజయ్ కుమార్ తెల్లాకుల సందీప్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, గజ్జల భాస్కర్, మిట్టపల్లి భాస్కర్, బండారు భాస్కరరావు, కాజా కృష్ణమూర్తి, జల్లా అవినాష్, గోండేలా శరణ్, డోకుపర్తి మోహన్ కృష్ణ, అనుమోలు రాజేష్, గ్రంధి లక్ష్మీ నరసయ్య భువనగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నుండి హైదరాబాదులో జరిగే కాంగ్రెస్ పార్టీ సభకు బయలుదేరిన..ఖమ్మం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గం:-రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగనున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తో గ్రామ, మండల, డివిజన్, పట్టణ, జిల్లా స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులు భారీ బహిరగసభలో పాల్గొనేందుకు ఖమ్మం పట్టణంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు %ౖ%రఘునాదపాలెం మండలలోని పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు తుమ్మల క్యాంప్ కార్యాలయంనుండి బస్ లలో %ౖ% కార్లులో తరలివెళ్ళినారు

## ఉన్నత పాఠశాలవిద్యార్థులకు స్కూల్ డైరీలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 04: మండలంలోని మండేలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 91 మంది విద్యార్థులకు సుమారు రూ.5 వేల విలువైన స్కూల్ డైరీలను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్ శుక్రవారం పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామమైన మండేలగూడెం పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయ లు ఇచ్చిన హోమ్ వర్క్ ను సులభంగా గుర్తుంచుకోవడంతో పాటు సకాలంలో సక్రమంగా చేయడానికి ఉపయోగపడే స్కూల్ డైరీలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యకుడు డ్యాగల రాజశేఖర్, మంగు రామకృష్ణ, పడిగం మహేష్, ముప్పిడి లక్ష్మణ్. రాము, రమేష్, మస్తాన్, శోభన్ బాబు, సంపత్, మహేం దర్. కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ బి ఐ డిప్యూటీ మే నేజర్ కు ఘన సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 4/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గతమూడు సం వత్సరాలుగా డిప్యూటీ మేనేజర్ గా విధు లు నిర్వహించి నిజాంసాగర్ కు బదిలీపై వె ళ్తున్న మల్లేశం ను మెప్మా ఆర్ పి లు శుక్ర వారం ఘనంగా సన్మానించారు ఈ సంద ర్భంగా మెప్మా సిబ్బంది మాట్లాడుతూ ప్ర భుత్వంవీధీవ్యాపారులకు ఆర్థిక సహాయం గా అందజేసే10,000 20,000 50,000 రూపాయల బ్యాంకు ప్రక్రియను త్వరితగ తిన పూర్తి చేసి వారికి అందజేయడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు ఈ కా ర్యక్రమంలో ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ ర మేష్ బ్యాంక్ సిబ్బంది మెప్మా ఆర్ పి లు సోనీ స్వప్న అనసూయ రేఖ కిరణ్ అంజన తదితరులు పాల్గొన్నారు

# పాలేరు టెన్నల్ పనుల్లో అవకతవకలు. .

- టెండర్ ప్రక్రియ లేకుండా పనులు ప్రారంభించడం ఏంటి.
- 15 కోట్ల ఖర్చుపై వివరాలు వెల్లడించాలి...
- యూ టీ పనులు ఆలస్యమైతే మళ్ళీ రైతులకు నష్టం...
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు. పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్
- అండర్ టర్నల్ నిర్మాణ పనులు పరిశీలించిన బిజెపి నేతలు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ పాలేరు ,జూలై 4 (అక్షరంన్యూస్)

పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, టెండర్ ప్రక్రియకు విరుద్ధంగా కాంట్రాక్టులు అప్పగించారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల బృందం పాలేరు వద్ద జరుగుతున్న అండర్ టెన్నల్ పనులను పరిశీలించింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుసంధానంగా ఉండే అండర్ టెన్నల్ కొట్టుకుపోయిన విషాద ఘటనను వారు గుర్తు చేశారు. కాలువ తెగిపోవడం వల్ల ఆయకట్టు రైతులు పంటలు నష్టపోయారని, సాగు నిష్ప్రయోజనమై రైతులు అప్పుల్లో మునిగిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనుభవం మరువకముందే ప్రభుత్వం తగిన గమనిక తీసుకోకుండా మరోసారి అదే తప్పిదాన్ని పునరావృతం చేస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెబుతూనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా మౌనాన్ని పాటిస్తోందని బీజేపీ విమర్శించింది.కాంట్రాక్టు పద్ధతిలో పనులను అప్పగించడంలో అనేక అనుమానాస్పద అంశాలున్నాయని నేతలు తెలిపారు. పారదర్శకత లేకుండా టెండర్లను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పనులను అప్పగించడం న్యాయపరంగా కూడా తప్పుపట్టదగిన చర్య అని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితి రైతులకు మరోసారి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశముందని హెచ్చరించారు.



తక్షణమే పనులను వేగవంతం చేయకపోతే సాగర్ జలాలు ఆయకట్టుకు చేరక మళ్లీ పంటలు నష్టపోవడం అనివార్యమవుతుందన్న భావన రైతుల మధ్య వ్యాపిస్తోంది.పనుల్లో నాణ్యత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నందున వాటిపై సాంకేతిక పరిశీలన జరిపించాలని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. నిర్మాణ ప్రక్రియలో జరుగుతున్న అన్ని ఖర్చుల వివరాలను ప్రభుత్వం తక్షణమే బహిరంగ పరచాలని కోరారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యాచరణ చేపడతామంటూ బీజేపీ నేతలు స్పష్టంగా హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, రైతుల హక్కులను కాపాడే పోరాటమని వారు స్పష్టం చేశారు.ఈ అంశంపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ కార్యకర్తలు కలెక్టరేట్ స్థాయిలో నిరసనలు, మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాలేరు అండర్ టెన్నల్ పనులు పూర్తవకపోతే, ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు సాగర్ జలాల చేరిక కష్టమవుతుందని బీజేపీ హెచ్చరించింది. రైతుల జీవనాధారమైన కాలువల పనులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం క్షమించలేని తప్పు అని బీజేపీ నాయకులు నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్, ఈవి రమేష్, మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, హట్యా నాయక్ , గుత్తా వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పుణ్యవతి , పాగర్తి సుధాకర్ , జాటోత్ మధు నాయక్, బజ్జురి మల్లారెడ్డి, బెల్లం మురళి, గుండా ఉపేందర్ రెడ్డి, రజిని రెడ్డి,మణి, మేకల నాగేందర్, జ్వాలా గౌడ్, రవీందర్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి..





**వైరా ఎస్సై పుష్పాల రామారావు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 4/ వైరా (అక్షరంన్యూస్)

సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని జాగ్రత్త పడాలని ,స్థానిక వైరా పట్టణ ఎస్ఐ పి రామారావు తెలిపారు. శుక్రవారం వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మీకు తోడుగా- మేమున్నాం". ఈనాడు ,ఈటీవీ సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన్ జ్యోతి అధ్యక్షతన జరిగిన "సైబర్ నేరాలు- అవగాహన" సదస్సులో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించడానికి కొంతమంది సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని, మన పర్సనల్ నెంబర్లకు ఫోన్ చేసి భయపెట్టి, మోసం చేసి డబ్బులు సంపాదించడానికి, సైబర్ మోసాలకి పాల్పడడానికి అనేక అప్లికేషన్స్ తయారుచేసి వాట్సప్ లో పెడుతున్నారని తెలుపుతూ, వీటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని ,తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసిన, వీడియో కాల్ చేసిన వాటికి స్పందించకుండా, వాటిని లిఫ్ట్ చేయవద్దని తెలిపారు. తెలియని అప్లికేషన్ లింకులు ఓపెన్ చేయద్దు అని తెలిపారు. ఏదైనా మోసం జరిగినట్టు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులు ను సంప్రదించవలసిందిగా తెలుపుతూ, వెంటనే 1930 ఫోన్ చేసి కంప్లైంట్ చేయవలసిందిగా తెలిపారు. సిబిఐ ,సిఐడి, పోలీస్ శాఖ అని చెబుతూ, ఎవరైనా ఫోన్ చేసి బెదిరిస్తే కంగారు పడకుండా, స్థానిక పోలీసులు దృష్టికి తీసుకు రావలసిందిగా తెలిపారు. డిజిటల్ అరెస్టులు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఎస్సై కి శాలువాతో చిరు సన్మానించారు.

## కొత్తగూడెం మండల స్థాయి విత్తనాల సేకరణలో రామవరం హై స్కూల్ కూలీ లైన్ హై స్కూల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 4 జూలై/ అక్షరం న్యూస్: విద్యార్థుల్లో పర్యావరణం-పచ్చదనం, చెట్ల ప్రాముఖ్యత పట్ల అవగాహన పెంచే క్రమంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు కొత్తగూడెం మండలంలో రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కూలీలైన్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్ ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆపై మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం ప్రథమ స్థానంలో, కూలీలైన పాఠశాల ద్వితీయ స్థానంలో ఉన్నాయి. కాంప్లెక్స్ స్థాయి విజేతలకు ?1000 మండల స్థాయి విజేతలకు ?5000 ప్రోత్సాహకంగా కలెక్టర్ ప్రకటించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించే వారికి 50 వేలు ప్రోత్సహంగా కలెక్టర్ ఇవ్వనున్నారు. చెట్ల పెంపకం-వాటి ప్రాముఖ్యత గూర్చి ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా జిల్లా కలెక్టర్ వినూత్న%శీ%గా శ్రీకారం చుట్టారు. 80 రకాలు సుమారుగా 70 %ఖస్త్ర% లా విత్తనాలను విద్యార్థులు సేకరించారు. కొత్తగూడెం మండల స్థాయి ఎంపికలో నిర్ణేతలుగా ఆనందఖని ఉన్నత పాఠశాల సీనియర్ సిబ్బంది, కూలీ లైన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లాలు, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సిఆర్పిలు మరియు ఎమ్ఆర్పిలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609